www.prajajwalanews.com

# ప్రజాజ్వాల

తెలుగు దినపత్రిక

బుధవారం | 18-6-2025 | సంపుటి: 15 | సంచిక: 20 | పేజీలు : 8 | వెల : 4/- | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

ప్రజాజ్వాల తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును

చీఫ్ ఎడిటర్ మాదగారి సుగ్రీవుడు, 9441284503

# నాలుగుచోట్ల ఆధునిక గోశాలలు

## వేములవాడ, యాదగిరిగుట్ట, ఎనికేపల్లి, పశుసంవర్ధక వర్శిటీలో అత్యాధునిక గోశాలల నిర్మాణం

- వేములవాడలో వంద ఎకరాలకు తక్కువ కాకుండా గోశాల
- రాష్ట్రంలో గోరక్షణకు సమగ్ర పాలసీ అధ్యయనానికి ముగ్గురు అధికారులతో కమిటీ
- కమిటీ సభ్యులుగా సబ్యసాచి ఘోష్, శైలజారామయ్యర్, రఘునందన్‌రావు
- సమీక్షా సమావేశంలో సిఎం రేవంత్‌రెడ్డి సిఎంకు గో సంరక్షణ అప్రోచ్ పేపర్



హైదరాబాద్: రాష్ట్రంలోగో సం రక్షణకు సమగ్ర విధానం రూపొందించాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకోసం వివిధ రాష్ట్రాల్లోని విధానాల అధ్యయనానికి ముగ్గురు అధికారులతో ఒక కమిటీని సిఎం నియమించారు. పశు సంవర్ధక శాఖ ప్ర త్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్య ర్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రా వులతో కూడిన కమిటీ ఈ విషయంలో లోతైన అధ్యయనం చేయాలని సిఎం ఆదేశించారు. రా ష్ట్రంలో గో సంరక్షణపై సిఎం రేవంత్‌రెడ్డి మంగళవారం సాయంత్రం తన నివాసంలో సమీక్ష ని ర్వహించారు. మన సంస్కృతిలో గోవులకు ఉ న్న ప్రాధాన్యం, భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకోవడంతో పాటు గోవుల సంరక్షణే ప్రధానంగా విధానాల రూపకల్పన ఉండాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. భక్తులు గోశాలలకు పెద్ద సంఖ్యలో గోవులు దానం చేస్తున్నారని,

(మిగతా 2వ పేజీలో)



## ఫోన్, ల్యాప్‌టాప్ ఇవ్వాల్సిన అవసరం లేదు

- ప్రభుత్వ లావాదేవీలకు సంబంధించి ఎలాంటి కోర్టు తీర్పులు లేవు
- గతంలో హైకోర్టు, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను కేటీఆర్‌కు వివరించిన న్యాయవాదులు
- ఫార్ములా-ఈ కేసు విచారణ తీరుపై న్యాయవాదులతో చర్చించిన కేటీఆర్

హైదరాబాద్: ఫార్ములా–ఈ కేసు విచారణ సందర్భంగా మొబైల్ ఫోన్లతోపాటు ల్యాప్‌టాప్ ఇవ్వాల ని ఏసీబీ కోరడంపై తన న్యాయవాదులతో చర్చించిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలని

(మిగతా 2వ పేజీలో)



## మావోయిస్టుల ముసుగేసి.. ఫోన్లు ట్యాప్ చేసి!

- ట్యాపింగ్‌కు మావోయిస్టుల పేరు వాడుకున్న ప్రభాకర్‌రావు టీమ్
- 2023 నవంబర్‌లో ఒకే రోజు 600 ఫోన్లు ట్యాపింగ్
- సిట్‌కు వాంగ్మూలం ఇచ్చిన పీసీసీ చీఫ్, రాజ్యసభ ఎంపీ
- నేడు పలువురు బీజేపీ నాయకులు, వ్యాపారుల వాంగ్మూలం
- బుధవారం నాలుగోసారి విచారణకు టి.ప్రభాకర్‌రావు
- ట్యాపింగ్‌కు కేసీఆర్, కేటీఆర్‌లే సూత్రధారులు: మహేశ్‌కుమార్‌గౌడ్

## మూడెకరాల రైతులకు భరోసా




## బీజాపూర్‌లో ముగ్గురిని చంపిన నక్సల్స్

బీజాపూర్ : ఛత్తీస్‌గఢ్ లోని బీజాపూర్ లోని పెద్ద కోర్మా గ్రామంలో మంగళవారం సా యంత్రం ముగ్గురు గ్రామస్థులను గొంతుకోసి హతమార్చారు. ఈ సంఘటనతో గ్రామంలో భయానక వాతావరణం నెలకొంది. గ్రామస్థులను తాళ్లతో కట్టి చంపారని పోలీస్ వర్గాలు తెలిపాయి. గ్రామస్థుల్లో భయం కలిగించేందు కు ఈ పిరికిచర్య చేపట్టారని పోలీసులు పేర్కొన్నారు. ఈ సంఘటన తరువాత గ్రామంలో భ ద్రతా బలగాలు మోహరించి భద్రతను పెం చాయి. ఈ దారుణానికి పాల్పడిన వారిని గుర్తించేందుకు గాలింపు చర్యలు చేపట్టారు.





## ఖమేనీ ఎక్కడ నక్కాడో మాకు తెలుసు

- ప్రస్తుతానికి ఆయనను చంపాలనుకోవడం లేదు
- ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరిక
- మరింత తీవ్రమైన ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం
- ఇజ్రాయెల్ దాడిలో ఖమేనీ సన్నిహితుడు అలీషన్మాదీ హతం
- ఇజ్రాయెల్ గూఢచార విభాగం మొస్సాద్ కేంద్ర కార్యాలయంపై ఇరాన్ క్షిపణుల వర్షం
- డ్రోన్ల తయారీ కేంద్రానికి భారీ నష్టం
- రెండు ఇరాన్ ఎఫ్14 యుద్ధవిమానాలు భస్మీపటలం
- పలు దేశాల గగనతలాలు మూసివేత
- ఎయిర్‌పోర్టుల్లో వేలాదిమంది పడిగాపులు
- యుద్ధం ముగియాలి : జి7
- ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ప్రత్యేక హెల్ప్‌లైన్

## బనకచర్లపై అఖిలపక్షం



- సచివాలయంలో ఎంపిల సమావేశం హాజరుకానున్న ముఖ్యమంత్రి రేవంత్ కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లకూ ఆహ్వానం
- అన్ని పార్టీల లోక్‌సభ, రాజ్యసభ సభ్యులకు మంత్రి ఉత్తమ్ లేఖలు
- బనకచర్లను వ్యతిరేకిస్తూ కేంద్రానికి రాసిన లేఖలను జత చేసిన మంత్రి
- పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్న మంత్రి ఉత్తమ్

2లో

## కిషన్‌రెడ్డీ జీ..నాకు అప్పాయింట్‌మెంట్ ఇవ్వండి: రాజాసింగ్



హైదరాబాద్: ఏదో ఒక వివాదాస్పద ప్రకటన చేస్తూ వార్తల్లో నిలిచే గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ ఆకస్మికంగా చేసిన ప్రకటన చర్చనీయాంశంగా మారింది. కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డితో వ్యక్తిగతంగా సమావేశమయ్యేందుకు తనకు అవకాశం ఇవ్వాలని, కొన్ని సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లాలని భావిస్తున్నట్లు రాజాసింగ్ మంగళవారం తెలిపారు. వ్యక్తిగతంగా

(మిగతా 2వ పేజీలో)

# మావోయిస్టుల ముసుగేసి.. ఫోన్లు ట్యాప్‌చేసి!



**ట్యాపింగ్‌కు మావోయిస్టుల పేరు వాడుకున్న ప్రభాకర్‌రావు టీమ్**

**2023 నవంబర్‌లో ఒకే రోజు 600 ఫోన్లు ట్యాపింగ్**

**సిట్‌కు వాంగ్మూలం ఇచ్చిన పీసీసీ చీఫ్, రాజ్యసభ ఎంపీ**

**నేడు పలువురు బీజేపీ నాయకులు, వ్యాపారుల వాంగ్మూలం**

**బుధవారం నాలుగోసారి విచారణకు టి.ప్రభాకర్‌రావు**

**ట్యాపింగ్‌కు కేసీఆర్, కేటీఆర్‌లే సూత్రధారులు: మహేశ్‌కుమార్‌గౌడ్**

హైదరాబాద్: తెలంగాణ స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్‌ఐబీ) కేంద్రంగా జరిగిన అక్రమ ఫోన్ ట్యాపింగ్ కేసులో కొత్తకొత్త విష యాలు బయటకు వస్తున్నాయి. ప్రతిపక్ష పార్టీల నేతలతో పాటు టార్గెట్ చేసిన బడా వ్యాపారులు, ప్రముఖుల ఫోన్లను ట్యాప్ చేయ దానికి నాటి ఎస్‌ఐబీ చీఫ్ టి.ప్రభాకర్‌రావు టీమ్.. వారందరికీ మావోయిస్టుల ముసుగు వేసినట్లు తేలింది. కొందరి ఫోన్ నంబర్లు మావోయిస్టులవి అని, మరికొందరివి వారి సానుభూతిపరులవి అని, ఇంకొందరు మావో యిస్టులకు సహకరిస్తున్నారనే అనుమానాలు అంటూ ట్యాపింగ్‌కు అనుమతి పొందారు. ఈ కేసు దర్యాప్తు చేస్తున్న సిట్ అధికారులు ఆ విషయాన్ని గుర్తించి.. ప్రభాకర్‌రావు టీమ్ ఎవరి ఫోన్లను ట్యాప్ చేసిందో, వారందరినీ బాధితుల జాబితాలో చేర్చారు. వారికి సాక్షులుగా నోటీసులు జారీ చేసి వాంగ్మూలాల నమోదు ప్రారంభించారు. మంగళవారం పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, గద్వాల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ సరిత, ఆమె భర్త తదితరులు సిట్ ఎదుట హాజరై వాంగ్మూలాలు ఇచ్చారు.

**నేడు మరికొందరు**

బుధవారం ఈటల రాజేందర్, ధర్మపురి అర వింద్, రఘునందన్‌రావు సహా మరికొందరు బీజేపీ కీలక నేతలు సిట్ ముందు వాంగ్మూ లాలు ఇవ్వనున్నారు. మరోపక్క ప్రభాకర్ రావును మంగళవారం విచారించాల్సి ఉండగా.. బుధవారానికి వాయిదా వేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎస్‌ఐబీ, స్పెషల్ ఆపరేషన్ టీమ్ (ఎస్‌ఓటీ) వేల ఫోన్లు ట్యాప్ చేసింది. రాజకీయ నాయకులు, బడా వ్యాపారులు, ప్రముఖులు, కొందరు జర్నలిస్టు లపై ఎస్‌ఓటీ నిఘా ఉంచిందని తేలింది. 2023 నవంబర్ 15న ఒకేరోజు ఏకంగా 600 ఫోన్లు ట్యాప్ చేసినట్లు సిట్ అధికారులు గుర్తించారు. ట్యాపింగ్ చేసే ఫోన్ నంబర్లు, వివరాలను రివ్యూ కమిటీని సమర్పించాల్సి ఉంటుంది. దీంతో ప్రభాకర్‌రావు అవన్నీ మావోయిస్టులు, వారికి మద్దతు ఇస్తున్నవారివి అని చెప్పి ట్యాపింగ్‌కు అనుమతి పొందారు. ఫలానా నంబర్లు ట్యాప్ చేయాలని సర్వీస్ ప్రొవైడర్లకు రాసిన లేఖల్లో కొన్నింటిని సిట్ అధికారులు సేకరించారు. నాడు అధికార పార్టీ ఎమ్మెల్యేల్లో అసంతృప్తుల ఫోన్లు సైతం ఎస్‌ఓటీ ట్యాప్ చేసింది. ప్రణీత్‌రావు ఆ వివరాలను ఎస్‌ఐబీలో అదనపు ఎస్పీగా ఉన్న భుజంగరావుకు అందించారని సిట్ గుర్తించింది. ట్యాపింగ్ ద్వారా రికార్డు చేసిన సంభాషణలను నివేదికలుగా మార్చి అవసరమైన వారికి ప్రభాకర్‌రావు పంపారు. దీనికోసం ప్రత్యేకంగా టైపింగ్ బృందా లను ఏర్పాటు చేశారు. ట్యాపింగ్‌లో వెలుగులోకి వచ్చిన కీలక వివరాలను అప్పటి అధికారపార్టీ నేతలకు భుజంగరావు, రాధాకిషన్‌రావు అందించినట్లు అధికారులు చెప్తున్నారు.

**కేసీఆర్, కేటీఆరే సూత్రధారులు**

రేవంత్‌రెడ్డి పీసీసీ చీఫ్‌గా, నేను వర్కింగ్ ప్రెసి డెంట్‌గా 2021లో బాధ్యతలు స్వీకరించాం. అప్పటి నుంచి చాలా సందర్భాల్లో మా కదలి కల్ని వాళ్లు గుర్తించారు. దీంతో మా ఫోన్లు ట్యాపింగ్‌లో ఉన్నాయని అనుమానం వచ్చింది. అప్పటి చీఫ్ సెక్రటరీని కలిసి ఫిర్యాదు చేశా ం. ఇవాళ వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. చట్ట వ్యతిరేకంగా కొన్ని వేల మంది కాంగ్రెస్ నాయకుల ఫోన్లు ట్యాప్ చేశారు. ఇది హేయ మైన చర్య. ఇలాంటి చర్యకు పాల్పడిన బీఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్, కేటీఆర్‌లు సిగ్గుతో తల వంచుకోవాలి.

# ఖమేనీ ఎక్కడ నక్కాడో మాకు తెలుసు

**ప్రస్తుతానికి ఆయనను చంపాలనుకోవడం లేదు**

**ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరిక**

**మరింత తీవ్రమైన ఇరాన్‌ఇజ్రాయెల్ యుద్ధం**

**ఇజ్రాయెల్ దాడిలో ఖమేనీ సన్నిహితుడు అలీషన్మాదీ హతం**

**ఇజ్రాయెల్ గూఢచార విభాగం మొస్సాద్ కేంద్ర కార్యాలయంపై ఇరాన్ క్షిపణుల వర్షం**

**డ్రోన్ల తయారీ కేంద్రానికి భారీ నష్టం**

**రెండు ఇరాన్ ఎఫ్14 యుద్ధవిమానాలు భస్మీపటలం**

**పలు దేశాల గగనతలాలు మూసివేత**

**ఎయిర్‌పోర్టుల్లో వేలాదిమంది పడిగాపులు**

**యుద్ధం ముగియాలి : జి7**

**ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ప్రత్యేక హెల్ప్‌లైన్**



వాషింగ్టన్: ఇరాన్ రాజధాని టెహ్రాన్‌పై ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అల్ ఖమేనీ రహస్య ప్రదేశంలో దాక్కున్నట్లు వార్తల వచ్చిన విషయం తెలిసిందే. ఖమేనీ మట్టుబెడితే తప్ప తమ రెండు దేశాల మధ్య యుద్ధం ఆగదని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు సైతం తాజాగా ప్రకటించడం విదతమే. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'ఖమేనీ ఎక్కడ దాగి ఉన్నాడో అమెరికాకు తెలుసు. అయితే ప్రస్తుతానికయితే ఆయనను హతమార్చాలని అనుకోవడం లేదు. ఆయన ఓ ఈజీ టార్గెట్ , ప్రస్తుతానికయితే అక్కడ సురక్షితంగా ఉన్నారు' అని అన్నారు. 'అయితే క్షిపణులు సామాన్య పౌరులను బలి తీసుకోవడాన్ని సైతం మేము కోరుకోవడం లేదు. మా ఓపిక తగ్గిపోతోంది. మీరు ఈ విషయాన్ని నా దృష్టికి తీసుకువచ్చినందుకు థ్యాంక్స్' అని అన్నారు. ఈ మేరకు తన ట్రూత్ సోషల్ మీడియా మంగళవారం ఓ పోస్టును ఉంచారు. అంతేకాదు ఇరాన్ బేషరతుగా లొంగిపోవాలని కూడా ఆయన డిమాండ్ చేశారు.




## కాళేశ్వరంపై బీఆర్ఎస్ పోరుబాట

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగమైన మేడిగడ్డ బరాజ్‌ను మర మ్మతు చేసి పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్న బీఆర్ఎస్.. ప్రాజెక్టుపై కాంగ్రెస్, బీజేపీ చేస్తున్న ప్రచారాన్ని ఎండగట్టాలని నిర్ణయించింది. కాళేశ్వరం ప్రాజెక్టు వాస్తవ స్థితిగతులను ప్రజలకు వివరించేందుకు ఈ నెల 21న పోరుబాట చేపట్టనుంది. మేడిగడ్డలోని రెండు పిల్లర్ల కుంగుబాటును చూపుతూ మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టు నిరుపయోగమైందంటూ వస్తున్న విమర్శలను తిప్పికొట్టేందుకు సన్నద్ధమవుతోంది. పోరుబాట కార్యక్రమంలో భాగంగా పార్టీ నేతలు స్థానిక రైతులతో కలిసి కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగంగా ఉన్న బరాజ్‌లు, పంపింగ్ స్టేషన్లు, రిజర్వాయర్లను సందర్శిస్తారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లండన్ పర్యటన నేపథ్యంలో మాజీ మంత్రి హరీశ్‌రావు ఈ కార్యక్రమానికి నేతృత్వం వహించే అవకాశాలు ఉన్నాయి. గోదావరి%-%బనకచర్ల లింక్ ప్రాజెక్టును అడ్డుకోవడంలో కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని, ఆ పార్టీల వైఖరిని ఎండగట్టేందుకు మరో నిరసన కార్యక్రమాన్ని కూడా చేపట్టాలని బీఆర్ఎస్ భావిస్తోంది. వచ్చే నెలలో బనకచర్ల ప్రాజెక్టుకు వ్యతిరేకంగా రాష్ట్ర బంద్ లేదా సడక్ బంద్ చేపట్టాలని బీఆర్ఎస్ యోచిస్తోంది. దీనిపై ఈ నెలాఖరులోగా కార్యాచరణ ప్రకటించే అవకాశమున్నట్లు బీఆర్ఎస్ వర్గాలు వెల్లడించాయి.

**నేడు లండన్‌కు కేటీఆర్**

ఇంగ్లండ్‌లోని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ ఆధ్వర్యంలో ఈ నెల 20, 21 తేదీల్లో జరిగే రెండు రోజుల సదస్సులో కేటీఆర్ పాల్గొంటారు. ఈ సదస్సులో 'ఫ్రాంటియర్ టెక్నాలజీస్ ఫర్ డెవలప్‌మెంట్ ఇన్ ఇండియా' అనే అంశంపై కేటీఆర్ కీలకోపన్యాసం చేస్తారు. దేశ ప్రగతి, తెలంగాణలో అమలు చేసిన వినూత్న విధానాలు, టెక్నాలజీ తదితరాలపై చర్చిస్తారు. ఈ సదస్సులో పాల్గొనేందుకు బుధవారం రాత్రి కేటీఆర్ లండన్‌కు బయలుదేరనున్నారు. ఈ నెల 24న హైదరాబాద్‌కు తిరిగి వస్తారని బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి. కాగా వైద్య పరీక్షల కోసం నందినగర్ నివాసానికి వచ్చిన పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ మరో రెండు రోజులపాటు ఇక్కడే బస చేయనున్నారు. ఇక్కడే పార్టీ ముఖ్య నేతలతో కేసీఆర్ భేటీ అయ్యి రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు, రాజకీయ పరిణామాలపై చర్చిస్తున్నట్లు తెలిసింది. ఇటీవల అమెరికాలోని డాలస్‌లో బీఆర్ఎస్ రజతోత్సవ సభ నిర్వహణలో క్రియాశీలంగా పనిచేసిన బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ విభాగం సమన్వయకర్త మహేశ్ బిగాలా మంగళవారం కేసీఆర్‌ను కలిశారు. డాలస్ సభను విజయవంతంగా నిర్వహించిన పార్టీ ఎన్ఆర్ఐ విభాగం నేతలను కేసీఆర్ అభినందించారు.

# బనకచర్లపై అఖిలపక్షం

హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ ప్రభు త్వం తలపెట్టిన గోదావరి– బనకచర్ల లింక్ ప్రా జె క్టు విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక ని ర్ణ యం తీసుకుంది. బనకచర్ల ప్రాజెక్టుపై చర్చించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అఖిల పక్ష సమావేశాన్ని ఏ ర్పాటు చేసింది. ఈ ప్రాజెక్టుపై అన్ని పార్టీల లోక్ సభ, రాజ్యసభ సభ్యులకు పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ఇవ్వాలని నిర్ణయించింది. రాష్ట్ర సచివాలయంలోని నీటిపారుదల శాఖ కార్యాలయంలో నే డు సాయంత్రం 4 గంటలకు నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బనకచర్లపై పవర్ పాయింట్ ప్రజేంటేషన్ (పిపిటీ) ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమానికి సిఎం రేవంత్‌రెడ్డి సైతం ముఖ్య అతిథిగా పాల్గొనుండగా కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లతో పాటు బిజెపి, బిఆర్ఎస్, ఎంఐఎం పార్లమెంట్ సభ్యులను కూడా రాష్ట్ర ప్ర భుత్వం ఆహ్వానించింది. ఈ మేరకు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి వారికి ఆహ్వాన లేఖలను పంపించారు.గోదావరి బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం అభ్యంతరాలు వ్యక్తం చేస్తుందని,అందులో భాగంగా 22 జనవరి 2025 న కేంద్ర ఆర్థిక, జల్‌శక్తి మంత్రులకు రాసిన లేఖలను సైతం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్ని పార్టీలకు ఆహ్వాన పత్రికతో పాటు ఈ లేఖలను సై తం పంపించారు. ఈ ప్రాజెక్టు విషయంలో అభ్యంతరాలను తెలుపుతూ జూన్ 3న సిఎం రేవంత్ రెడ్డి తో కలిసి కేంద్ర మంత్రి సిఆర్ పాటిల్‌ను కలిసి వి షయాన్ని వివరించినట్టుగా ఆ లేఖలో మంత్రి ఉ త్తమ్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అన్ని అంశాల ను దృష్టిలో ఉంచుకొని తదుపరి చర్యలు తీసుకునేందుకు నేడు ఈ పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ని ర్వహించబోతున్నట్లు మంత్రి ఉత్తమ్ ఆహ్వాన లేఖ లో తెలిపారు. ఎపి ప్రభుత్వం కేంద్ర జలశక్తి శాఖ వద్దకు బనకచర్ల ప్రాజెక్టును నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపిందని, ప్రాథమిక అధ్యయనంలో, ఈ ప్రాజెక్ట్ 1980 నాటి గోదావరి జల వివాద ట్రి బ్యునల్ అవార్డు, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014ను ఉల్లంఘించినట్లు కనిపిస్తోందని మంత్రి ఉత్తమ్ అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ ఈ ఏడాది జనవరి 22వ తేదీన కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. ఈ ప్రాజెక్ట్ తెలంగాణ ప్రజల నీటి హక్కులను హరించేలా ఉందని ఆ లేఖలో మంత్రి పేర్కొన్నారు. దీనిపై స్పందించిన కేంద్ర జల్‌శక్తి శాఖ తమకు ఎపి నుంచి ఎలాంటి డిపిఆర్ అందలేదని పేర్కొంది. ఆ తర్వాత కూడా పలుమార్లు మంత్రి ఉత్తమ్ కేంద్రానికి లేఖలు రాశారు. ఎపి జలశక్తి శాఖకు ప్రతిపాదనలు పంపినందున దీనిని అడ్డుకునేందుకు ఎలా ముందుకెళ్లాలన్న విషయం చర్చించేందుకు రావాలని అన్ని పార్టీలకు మంత్రి ఉత్తమ్ విజ్ఞప్తి చేయడంతో నేడు అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

**నీటిని తరలించే హక్కు మాకూ ఉంది: ఎపి మంత్రి నిమ్మల రామానాయుడు**

తెలంగాణ ప్రాజెక్టులకు సంబంధించి అప్పుడు, ఇప్పుడు సిఎం చంద్రబాబు సానుకూలంగా ఉన్నారని ఆంధ్రప్రదేశ్ జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. ఎపి సచివాలయంలో మంగళవారం ఆయన బనకచర్ల ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో తగిన మదింపు లేకుండా ఎగువన ప్రాజెక్టులు కడితే నష్టపోయేది ఎపి రైతులేనన్నారు. దిగువ పరీవాహక ప్రాంతాల ప్రత్యేక హక్కులు గురించి మాత్రమే చంద్రబాబు మాట్లాడారని ఆయన పేర్కొన్నారు. అంతే తప్ప తెలంగాణ ప్రాజెక్టులను ఆపాలనే ప్రయత్నం కాదన్నారు. గతంలో సీతమ్మ బ్యారేజీ, సీతారాం సాగర్ లిఫ్టును కూడా తాము వ్యతిరేకించ లేదన్నారు. గోదావరి నుంచి ఇతర రివర్ బేసిన్‌లకు నీటిని తరలించే హక్కు చట్టం ప్రకారం తమకు ఉందని ఆయన స్పష్టం చేశారు. ఆ చట్టం ప్రకారమే తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్టును కట్టారని, ఎపిలోనూ తాము బనకచర్ల ప్రాజెక్టును చేపడుతున్నట్లు మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.

## నాలుగుచోట్ల ఆధునిక గోశాలలు

స్థ లాభావం, ఇతర సమస్యలతో అవి తరచూ మృ త్యువాత పడుతున్నాయని సిఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఆ పరిస్థితులను అధిగమించి గోవుల సంరక్షణే ధ్యేయంగా తొలుత రాష్ట్రంలోని నా లుగు ప్రదేశాల్లో ఆధునిక వసతులతో గోశాలలు నిర్మించాలని సిఎం సూచించారు. ప్రముఖ దేవస్థానాల ఆధ్వర్యంలో కోడె మొక్కులు చెల్లించే వేములవాడ, యాదగిరిగుట్ట, హైదరాబాద్ నగర సమీపంలోని ఎనికేపల్లి, పశు సంవర్ధక శాఖ వి శ్వ విద్యాలయం సమీపంలో విశాల ప్రదేశాల్లో తొలుత గోశాలలు నిర్మించాలని సిఎం సూచించారు. భక్తులు అత్యధిక భక్తిశ్రద్ధలతో సమర్పిం చే కోడెల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ కనపర్చాలని సిఎం సూచించారు. వేములవాడ సమీపంలో వంద ఎకరాలకు తక్కువ కాకుండా గోశాల ఉండాలని సిఎం తెలిపారు. గో సంరక్షణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతటి వ్యయానికైనా వెనుకాడదని సిఎం స్పష్టం చేశారు. అనంతరం రాష్ట్రంలో గోశాలల నిర్వహణకు సంబంధించిన అప్రోచ్ పేపర్‌ను అధికారులు సిఎంకు అందజేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శులు వి.శేషాద్రి, శ్రీనివాసరాజు, పశు సంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ గోపి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్, ల్యాప్‌టాప్ ఇవ్వాల్సిన అవసరం లేదు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భావిస్తున్నారు. మంగళవారం తన న్యాయవాదులతో విచారణ తీరు తెన్నులపై చర్చించారు. 'ఏసీబీ విచారణ ప్రభుత్వ నిర్ణయంతో నిర్వహించిన క్రీడా కార్యక్రమానికి సంబంధించినది. ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న తర్వాత రేసు నిర్వహణ పూర్తిగా అధికార యంత్రాంగం ద్వారా సాగింది. ఇందులో కేటీఆర్ వ్యక్తి గతంగా పరిమిత పాత్ర మాత్రమే వహించారు. ఫార్ములా–ఈ కేసు ప్రభుత్వ లావాదేవీకి సంబంధించినదే తప్ప, వ్యక్తిగత సంభాషణకు సంబంధించి కాదు' అని కేటీఆర్ న్యాయవాదులు స్పష్టం చేశారు. 'ఈ అంశానికి సంబంధించి ఆయా సంస్థలతో జరిగిన ఒప్పందాలన్నీ ప్రభుత్వానికి అందుబాటు లో ఉన్నాయి. అప్పట్లో మంత్రిగా ఉన్న కేటీఆర్‌ను వ్యక్తిగత సమాచారం అడిగే హక్కు ఏసీబీకి లేదు. సమాచారం అంతా ప్రభుత్వానికి అందు బాటులో ఉన్నా కేవలం రాజకీయ వేధింపుల కోణంలో కేటీఆర్ మొబైల్ ఫోన్‌ను అడగడం వెనుక న్యాయ సమ్మతమైన కారణాలు లేవు' అని న్యాయ వాదులు కేటీఆర్‌కు చెప్పినట్లు సమాచారం. 'విచారణ సంస్థలు ఒక పౌరుడి నుంచి సేకరించిన సమాచారాన్ని తిరిగి అదే పౌరునిపై వాడే కుట్ర చేయడం అన్యాయమని గతంలో కోర్టులు పలు తీర్పులు ఇచ్చాయి. వ్యక్తిగతంగా వాడే ఫోన్లను కోర్టు తీర్పు లేకుండా ఇవ్వాల్సిన అవసరం లేదు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21, ఐటీ చట్టం ప్రకారం ఏసీబీ తీరు వ్యక్తిగత హక్కులకు విఘాతం కలిగిస్తుంది. ఈ చట్ట ప్రకారం కేవలం కోర్టు తీర్పుతోనే విచారణ సంస్థలు మొబైల్, ల్యాప్‌టాప్ లాంటి వ్యక్తిగత ఉపకరణాలు అడగవచ్చు. ఎలాంటి ప్రజాప్రయోజనం లేని సందర్భంలో విచారణ సంస్థలు ఇలాంటి ఆదేశాలు ఇవ్వలేవన్నారు. ఈ కేసు పూర్తిగా రాజకీయ వేధింపుల కోణంలో జరుగుతోంది' అని కేటీఆర్‌కు న్యాయవాదులు వివరించారు.

## కిషన్‌రెడ్డీ జీ..నాకు అప్పాయింట్‌మెంట్ ఇవ్వండి: రాజాసింగ్

కలిసేందుకు సమయం ఇవ్వాలని రాజాసింగ్ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఎక్కడ, ఎప్పుడు అందుబాటులో ఉంటారో తెలియజేస్తే, తానే అక్కడికే వచ్చి కలుస్తానని, అందుకు తనకు సమయం కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా రాజాసింగ్ సానుకూల ధృక్పథంతో మాట్లాడుతూ రాష్ట్రానికి, దేశానికి బీజేపీ అవసరమని అన్నారు. ఈ సమయంలో వ్యక్తిగత విషయాలు పక్కన బెట్టి పార్టీలో అంతా ఐక్యంగా కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. అందరూ సమష్టిగా పనిచేస్తేనే తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాగలదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. దీంతో గత కొన్ని నెలలుగా కిషన్‌రెడ్డి, బండి సంజయ్ తదితరులపై పరోక్షంగా విమర్శలు గుప్పించి ఒక్కసారిగా కిషన్‌రెడ్డి అపాయింట్‌మెంట్ ఇవ్వాలని ఎవరూ ఊహించని రీతిలో కోరడం ప్రస్తుతం ఆ పార్టీ నాయకుల్లో చర్చ సాగుతోంది. అయితే ఇలా మీడియా ద్వారా కిషన్‌రెడ్డికి విజ్ఞప్తి చేయడంపై ఆయన ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సి ఉంది.

## మూడెకరాల రైతులకు భరోసా

హైదరాబాద్: రైతు భరోసా ఇచ్చి రైతులకు అండగా నిలబడతామన్న సిఎం రేవంత్‌రెడ్డి ఆ మా ట ప్రకారం రైతుల ఖాతాల్లో నిధులు జమ చేస్తున్నారు. వానాకాలం వ్యవసాయ సీజన్ ప్రారంభం అయ్యే నా టికి ఈ పథకాన్ని అమలు చేయడం ప్రారంభించారు. దీనిలో భాగంగా ఈ నెల 16 సోమవారం రెండు ఎకరాల వరకు వ్యవసాయ భూమి ఉన్న రైతులందరి ఖాతాల్లోకి ఎకరానికి రూ.6 వే ల చొప్పున నిధులను ప్రభుత్వం జమ చేసింది. కాగా మంగళవారం మూడు ఎకరాల వరకు ఉన్న రైతులందరి ఖా తాల్లో ఎకరానికి రూ.6 వేల చొప్పున రూ.1,551.89 కోట్లను జమ చేసే వి ధంగా నిధులను విడుదల చేశామని మంత్రి తుమ్మల తెలిపారు. మూడు ఎకరాలు ఉన్న 10.45 లక్షల మంది రైతులకు సంబంధించిన 25.86 లక్ష ల ఎకరాలకు గాను రైతు భరోసా కిం ద ఈ నిధులను విడుదల చేసినట్లు మంత్రి స్పష్టం చేశారు. ఎకరాలతో సంబంధం లేకుండా మిగిలిన అర్హులై న రైతులందరికి రైతు భరోసా అందిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు.

## తల్లిదండ్రులు ఉన్నంత వరకు వాటాలు కోరకుండా చేయాలి



హైదరాబాద్: నిత్యం పెరిగిపోతున్న తోబుట్టువుల ఆస్తి తగాదాలు, వివాహ వివాదాలపై ఓ కేసు విచారణ సందర్భంగా జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఉన్నత చదువులు చదువుకుని.. మంచి ఉద్యోగం చేస్తూ.. ఆర్థికంగా బాగానే ఉన్నా.. స్వల్ప ఆస్తి కోసం కొందరు సోదరులు, [illegible] కొట్లాడుతుంటారన్నారు. ఒకరిపై ఒకరు కేసులు, పిటిషన్లు వేసుకుంటూ న్యాయస్థానాలను పెద్ద ఎత్తున ఆశ్రయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సూర్యాపేటలోని అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయాలని గతంలో ఈ కోర్టు ఇచ్చిన ఆదేశాలను మునిసిపల్ అధికారులు అమలు చేయడం లేదంటూ హైదరాబాద్ నివాసి చార్టర్డ్ అకౌంటెంట్ రాహుల్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కూల్చిన తర్వాత స్థలాన్ని సమానంగా పంచేలా ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి విచారణ చేపట్టారు. 2024, ఫిబ్రవరిలో జారీ చేసిన స్పీకింగ్ ఆర్డర్ ప్రకారం చర్యలు చేపట్టి.. స్టేటస్ రిపోర్టును తమకు తెలియజేయాలని సూర్యాపేట మునిసిపాలిటీని ఆదేశించారు. తదుపరి విచారణ జూలై 28కి వాయిదా వేశారు. కేసు విచారణ సందర్భంగా పిటిషన్ వేసిన వ్యక్తి ఆ భవనంలో ఉంటున్న వారికి సోదరుడు అని.. నలుగురి మధ్య ఆస్తి వివాదం ఉందని తెలుసుకుని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ మధ్య ఇలాంటి పిటిషన్లు న్యాయస్థానాల్లో పెరిగిపోతున్నాయని, కుటుంబ సంబంధాలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

## చరిత్ర సృష్టించిన దౌత్య విజయం

ప్రపంచంలో సుస్థిరమైన శాంతిని నెలకొల్పాలన్న పరమాశయంతో 'పంచశీలాలు' రూపొందించిన దేశం భారత్. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన అనంతరం దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ విదేశాంగ వ్యవహారాల శాఖను తన వద్దనే ఉంచుకొన్నారు... ప్రపంచంలో సుస్థిరమైన శాంతిని నెలకొల్పాలన్న పరమాశయంతో 'పంచశీలాలు' రూపొందించిన దేశం%-% భారత్. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన అనంతరం దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ విదేశాంగ వ్యవహారాల శాఖను తన వద్దనే ఉంచుకొన్నారు. భారతదేశ సంప్రదాయాలు, చరిత్ర, తత్త్వశాస్త్ర విధానాలను విదేశాలకు తెలియజెప్పి సమభావం, పరస్పర సహకారంతో ప్రపంచ దేశాలతో భారత్ సహజీవనం చేయాలనుకొంటున్నట్లు నెహ్రూ పలు అంతర్జాతీయ వేదికలపై నుంచి చెప్పేవారు. ఇందుకు అనుగుణంగానే ఏ దేశానికీ అనుకూలం కాని తటస్థ వైఖరిని భారతదేశం అనుసరించింది. ఏ కూటమితోనూ పొత్తు కుదుర్చుకోకుండా తటస్థంగా ఉన్న దేశాలే ప్రపంచంలో శాంతి వాతావరణాన్ని సృష్టించగలవని ప్రధాని నెహ్రూ తరచుగా చెప్పేవారు.

తొలుత నెహ్రూ అనుసరించిన విదేశాంగ విధానం విమర్శల పాల్కెంది. అనివార్యంగా సాంకేతిక పరిజ్ఞానం కోసం సోవియెట్ రష్యాతో చెలిమి చేయాల్సి రావడం వల్ల చాలాకాలం అమెరికాలోని అధికార వర్గాలు భారతదేశం పట్ల విరోధభావాన్ని ప్రకటించాయి. అంతేకాకుండా శాంతికి, ప్రజాస్వామ్యానికి మరో రూపం అంటూ పాకిస్థాన్‌ను అమెరికా భుజాలకెత్తుకొని మోసింది. అయితే.. కెన్నెడీ అధ్యక్షుడయ్యాక భారత్ పట్ల అమెరికా వైఖరి క్రమంగా మారింది. భారతదేశం అనుసరించే తటస్థ వైఖరి శక్తివంతమైనదనీ, భారతీయులు ప్రచ్ఛన్నయుద్ధంతో సంబంధం పెట్టుకోకపోయినా శాంతికి, స్వాతంత్ర్యానికి బద్ధుల్కె ఉంటారని జాన్.ఎఫ్.కెన్నడీతో సహా నాటి పలువురు దేశాధినేతలు భారత్ విదేశాంగనీతిని కొనియాడారు. నెహ్రూ తర్వాత దేశానికి ప్రధానుల్కెన లాల్‌బహుదూర్ శాస్త్రి, ఇందిరాగాంధీ అదే పథాన్ని అనుసరించారు. ప్రపంచంలోని చిన్న దేశాలు, బలహీన దేశాలు, అభివృద్ధి చెందుతున్న తృతీయ దేశాలు.. తప్పనిసరిగా అభివృద్ధి చెందిన దేశాల ఆర్థిక, శాస్త్ర, సాంకేతిక సహాయం లేకుండా తమంతట తాముగా అభివృద్ధి చెందలేవు. కాబట్టి ఆనాడు మూడు శక్తివంతమైన పక్షాలుగా విడిపోయి ఉన్న ఉత్తర అమెరికా, యూరప్, సోవియెట్ యూనియన్ల సహాయ సహకారాలు పొందడం అవసరం. అయితే ఏదో ఒక పక్షంలో చేరితే, మిగతా రెండు పక్షాల నుంచి దూరం కావాల్సి వస్తుంది. కాబట్టి, తటస్థంగా ఉన్నప్పుడు ఆ పక్షాల మధ్య పరస్పరం ఉన్న వైరుధ్యాలకు సంబంధం లేకుండా ఈ దేశాలు అందరి సహాయ సహకారాలు పొందవచ్చునని 'పండిట్ నెహ్రూ' చేసిన సూత్రీకరణకు అనేక దేశాలు ఆమోదం తెలిపాయి. పండిట్ నెహ్రూ, నాటి ఈజిప్ట్ ప్రధాని నాసర్, నాటి యుగోస్లేవియా మార్షల్ టిటోల చొరవ కారణంగానే అలీన దేశాల కూటమి ఏర్పడింది. ఆ తర్వాత పలు దశాబ్దాల పాటు కూటమిలోని దేశాలు అన్ని పక్షాలతో సన్నిహిత సంబంధాలు నెలకొల్పుకొని, వాటి సహాయ సహకారాలతో అభివృద్ధి పథంలో ముందుకెళ్లాయి.

నెహ్రూ అనుసరించిన విదేశాంగ విధానానికి సర్వత్రా ఆమోదం లభించింది. మొరార్జీదేశాయ్, ఆ తర్వాత మళ్లీ ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ, వి.పి. సింగ్, పీవీ నరసింహారావు, అటల్ బిహారీ వాజపేయి నుంచి నేటి ప్రధాని నరేంద్ర మోదీ వరకు అనుసరించే విదేశాంగ నీతిలో పెద్దగా మార్పులేదు. వారందరూ కూడా నెహ్రూ బాటలోనే తటస్థ వైఖరినే అనుసరించారు. ఆ కారణంగానే నేడు భారత్ అన్ని దేశాలతో సవ్యమైన ఆర్థిక, వాణిజ్య, దౌత్య సంబంధాలను ఏర్పర్చుకోగలిగింది. కాగా, దేశ సమగ్రతకు ముప్పు వాటిల్లిన పరిస్థితులలో రాజకీయాలకు అతీతంగా దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు ఏకతాటిపైకి రావడం కూడా గతం నుంచి వస్తోంది. 1971లో బంగ్లాదేశ్ విముక్తి కోసం పాకిస్థాన్‌తో యుద్ధం చేయాల్సి వచ్చినపుడు దేశం యావత్తూ ఒక్క గొంతుకగా మారింది. రాజీవ్‌గాంధీ, పీవీ నరసింహారావులు దేశ ప్రధానులుగా ఉండగా, యున్కెటెడ్ నేషన్స్ సదస్సులలో పాల్గొన్న భారత్ దౌత్య బృందానికి నాటి విపక్షనేత వాజపేయి నేతృత్వం వహించారు. వాజ్‌పేయి ప్రధానిగా ఉండగా పాకిస్థాన్‌కు దగ్గరవ్వడానికి కృషి చేసినప్పుడు ఆయనకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయి. అలాగే, కార్గిల్ యుద్ధం చేయాల్సి వచ్చినపుడు జాతి అంతా ఒక్కట్కెంది. స్వల్ప విభేదాలు మినహాయిస్తే.. పొరుగుదేశం పాకిస్థాన్ పాల్పడే క్రాస్‌బోర్డర్ కేంద్రంలో ఎవరు అధికారంలో ఉన్నా వారికి మద్దతు తెలుపుతున్నాయి.

**-ఎడిటర్**

## అర్ధాంతరంగా అమెరికాకు ట్రంప్



అమెరికా దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. తన కెనడా పర్యటనను అర్ధాంతరంగా ముగించుకున్నారు. ఆయన అమెరికా బయలుదేరి వెళ్లనున్నారు. కెనడా పర్యటనలో ఉన్న అమెరికా దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన పర్యటనను కుదించుకున్నారు. జీ 7 సదస్సులో పాల్గొన్న ఆయన వెంటనే ఆమెరికాకు బయలుదేరేందుకు సమాయత్తమవుతున్నారు. అమెరికా చేరుకున్న వెంటనే భద్రతా మండలితో అత్యసవర సమావేశం నిర్వహించనున్నారు. ఈ మేరకు వైట్ హౌస్ ఉన్నతాధికారులు వెల్లడించారు. ఇజ్రాయెల్, ఇరాన్ దేశాల మధ్య యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఆయన ఈ పర్యటనను కుదించుకున్నట్లు తెలుస్తోంది. మరోవైపు.. ఈ యుద్ధం ముగించాలని ఇప్పటికే జీ 7 సదస్సులో పాల్గొన్న నేతలు పిలుపు నిచ్చిన సంగతి తెలిసిందే.మరోవైపు.. అమెరికా రాగానే ట్రంప్ పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. భద్రతా సలహాదారులతో ఆయన అత్యవసర సమావేశం నిర్వహించనున్నారు. అందుకోసం వైట్‌హౌస సిచ్యుయేషన్ రూమ్‌లో సిద్ధంగా ఉండాలని భద్రతా మండలి అధికారులను ఆదేశించారు. ఇజ్రాయెల్, ఇరాన్ ఉద్రికత్తలకు సంబంధించి ట్రంప్ కీలక ప్రకటన లేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.



## నిలిచిన రవాణా

ఇరాన్ రాజధాని టెహ్రాన్ సహా అనేక ప్రాంతాల్లో ఇజ్రాయెల్ దాడులు తీవ్ర నష్టాన్ని కలిగించాయి. ఈ దాడులు న్యూక్లియర్ సదుపాయాలు, సైనిక కేంద్రాలు సహా కీలక మౌలిక వసతులపై జరిగాయి. దీంతో అక్కడి రవాణా సౌకర్యాలు పూర్తిగా స్తంభించి పోయాయి.ఇరాన్‌లో దాడుల వేళ పరిస్థితులు అంతకంతకు పెరుగుతున్నాయి. దీంతో అక్కడి జనాల జీవనం కష్టంగా మారింది. ఈ క్రమంలో ఇరాన్ కోమ్ ప్రాంతంలోని 55 ఏళ్ల అఫ్గాన్ వ్యాపారవేత్త హుస్సేన్ తన స్వదేశానికి తిరిగి వెళ్లాలని నిర్ణయించుకున్నాడు. కానీ, ఇరాన్ గగనతలం పూర్తిగా క్లోజ్ చేశారు. విమానాలు, మార్కెట్లు, అన్నీ మూతపడ్డాయి. ఈ క్రమంలో ట్యాక్సీ కూడా దొరకడం కష్టంగా మారిందని వాపోయాడు. ఘర్షణ తీవ్రమవుతుండటంతో ఏ డ్రైవర్ కూడా అతన్ని సరిహద్దు వరకు తీసుకెళ్లలేదు. దీంతో ఆదివారం (జూన్ 15) దాడుల తర్వాత అతను టెహ్రాన్ పారిపోయాడు. ప్రస్తుతం అతను ఒక చిన్న హెూటల్ బేస్‌మెంట్‌లో బతుకుతున్నానని ఓ మీడియాకు చెప్పాడు.ఇజ్రాయెల్ శుక్రవారం (జూన్ 13) ఇరాన్ రాజధాని టెహ్రాన్ సహా పలు ప్రాంతాలపై భారీ దాడులు చేసింది. ఈ దాడుల్లో సీనియర్ సైనిక అధికారులు, న్యూక్లియర్ శాస్త్రవేత్తలు చనిపోయారు. కీలకమైన మౌలిక సదుపాయాలు ధ్వంస మయ్యాయి. లకోమ్ నుంచి 18 మైళ్ల దూరంలో ఉన్న న్యూక్లియర్ ఎన్‌రిచ్‌మెంట్ సౌకర్యం కూడా లక్ష్యంగా మారింది. దీనికి ప్రతీకారంగా ఇరాన్ వందలాది డ్రోన్లు, క్షిపణులతో దాడులు చేసింది. నాలుగు రోజులుగా జరుగుతున్న ఈ దాడులు ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య పరిస్థితిని మరింత దిగజార్చాయి. ఈ క్రమంలో అక్కడి ప్రజలు భయం భయంగా జీవిస్తున్నారు.ఈ సంఘర్షణ కారణంగా (%×తీుఖఅ ×ంతీుఖవశ్రీ జశీఅటశ్రీఱష్‌%) మధ్య ప్రాచ్యంలోని చాలా దేశాలు తమ గగనతలాన్ని మూసివేశాయి. డజన్ల కొద్ది విమానాశ్రయాలు విమాన సర్వీసులను తీవ్రంగా తగ్గించాయి. దీంతో వేలాది మంది ప్రయాణీకులు నిరాశ్రయులయ్యారు. ఈ క్రమంలో 50,000 మంది ప్రయాణీకులు విదేశాల్లో చిక్కుకుపోయారు. మరి కొందరు అక్కడి నుంచి వేరే ప్రాంతానికి వెళ్లాలని చూసినా కూడా సాధ్యం కావడం లేదు. దేశంలోని మూడు విమానయాన సంస్థల జెట్‌లు సైప్రస్‌లోని లార్నాకాకు తరలించబడ్డాయి.50 ఏళ్ల జివికా బెర్గ్ న్యూయార్క్ నుంచి ఇజ్రాయెల్‌కు విమానంలో ప్రయాణిస్తుండగా, ల్యాండింగ్ సమయంలో పైలట్ నుంచి ఊహించని సందేశం వచ్చింది.

క్షమించండి, మనం లార్నకాకు మళ్లించబడ్డామని పేర్కొన్నారు. బెర్గ్, బర్లిన్ నుంచి వచ్చిన మరో ఇజ్రాయెల్ విమానాన్ని సైప్రస్‌లోని లార్నకా విమానాశ్రయంలో లాండ్ చేశారు. ఇప్పుడు అతను లార్నకాలోని ఒక హెూటల్‌లో ఉంటూ జీవిస్తున్నారు. ఇరాన్‌లో చిక్కుకున్న వేలాది మంది భారతీయ విద్యార్థులలో అర్సలాన్ అహ్మద్ ఒకరు. మెడికల్ విద్యార్థులతో సహా ఇతర విద్యార్థులు తమ హాస్టళ్లను విడిచి బయటకు రావడం లేదు.

## ఇరాన్ ప్రభుత్వ మీడియాపై దాడి.. లైవ్‌లో పారిపోయిన యాంకర్..



ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు అంతకంతకూ పెరుగుతూనే ఉన్నాయి. టెల్ అవీవ్ బాంబు దాడికి లైవ్‌లో వార్తలు చదువుతున్న యాంకర్ ప్రాణభయంతో పరుగులు పెట్టింది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో విపరీతంగా చక్కర్లు కొడుతోంది.ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య పోరు నాలుగో రోజున కూడా భీకరంగా సాగింది. మొదట టెహ్రాన్ ఏకంగా 100కు పైగా బాలిస్టిక్ క్షిపణులతో ఇజ్రాయెల్ పై విరుచుకుపడింది. ఈ దాడిలో సుమారు 11 మంది ఇజ్రాయెల్ పౌరులు మృతి చెందగా.. 300ల మందికి పైగా గాయపడ్డారు. ఇందుకు ప్రతీకారంగా టెల్ అవీవ్ కూడా రెచ్చిపోయింది. గగనతలం నుంచి ఇరాన్ పై బాంబుల వర్షం కురిపించింది. ఇరాన్ ప్రభుత్వ మీడియా ఛానల్ పై బాంబు దాడి చేసింది. ఆ సమయంలో స్టూడియోలో వార్తలు చదువుతున్న మహిళా యాంకర్ ప్రాణభయంతో ఒక్కసారిగా పరుగులుపెట్టింది. లైవ్‌లో వార్తలు చదువుతున్న న్యూస్ రీడర్ పారిపోతున్న దృశ్యాలు ప్రస్తుతం నెట్టింట వైరల్ గా మారాయి.ఇజ్రాయెల్ టెహ్రాన్‌లో ఉన్న ఇరాన్ ప్రభుత్వ ఛానల్ %×=×దీ% ప్రధాన కార్యాలయంపై సోమవారం బాంబు దాడి చేసింది. భారీ పేలుడు శబ్దాలు రావడంతో ప్రత్యక్ష ప్రసారంలో వార్తలు చదువుతున్న న్యూస్ రీడర్ ప్రాణభయంతో పరుగులు పెట్టింది. హిజాబ్ ధరించిన మహిళా యాంకర్ భయంతో తన సీటు నుంచి లేచి పారిపోతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. యాంకర్ వెళ్లిన మరుక్షణమే దట్టమైన నల్లటి పొగ స్టూడియోని చుట్టుముట్టి శిథిలాలు రాలిపడటం వీడియోలో గమనించవచ్చు. అయితే, బాంబు దాడి జరిగిన వెంటనే %×=×దీ% ప్రత్యక్ష ప్రసారాలను తిరిగి ప్రారంభించింది. ఐఆర్ఐబి కార్యాలయాలపై జరిగిన దాడిని ఇరాన్ తీవ్రంగా ఖండించింది. ఇది 'దుష్ట చర్య', 'యుద్ధ నేరం' అని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఎస్మాయిల్ బఖై అభివర్ణించారు. తమ ప్రజలపై భీకర దాడులతో దారుణాలకు తెగబడుతున్న ఇజ్రాయెల్ పై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (%ఖచీూజ%) చర్య తీసుకోవాలని కోరారు. శత్రుదేశం ఇజ్రాయెల్ సైనిక చర్యతో ఇస్లామిక్ విప్లవాన్ని, ఇరాన్ స్వరాన్ని అణచివేయలేదని ఆయన పేర్కొన్నారు. కాగా, ఇజ్రాయెల్ దాడుల్లో ఇప్పటివరకూ 200మందికి పైగా ఇరాన్ వాసులు ప్రాణాలు కోల్పోయారు.



## చర్చలకు సిద్ధమే..!

ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య దాడులు మంగళవారంతో ఐదోరోజుకు చేరుకున్నాయి. ఇరువైపులా దాడులు ఉద్ధృతం చేస్తున్నాయి. దీంతో టెహ్రాన్‌లోని తమ దేశ పౌరులను వెంటనే ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయాలని ట్రంప్ ఆదేశించారు.ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య దాడులు ఉద్ధృతం కావడంతో న్యూక్లియర్ ప్రోగ్రాంపై చర్చలకు టెహ్రాన్ సుముఖత వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. అరబ్ మిత్ర దేశాలతో ఇటు ఇజ్రాయెల్‌కు, అమెరికాకు రాయబారం పంపిందని చెబుతున్నారు. ఇరువర్గాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఉద్రిక్తతలు తగ్గేలా చర్చలకు తాము సిద్ధమేనని, అయితే ఇజ్రాయెల్‌కు మద్దతుగా ఘర్షణలో అమెరికా పాలుపంచుకోరాదని ఇరాన్ షరతు పెట్టినట్టు సమాచారం. గల్ఫ్ దేశాలైన సౌదీ, ఖతార్, ఒమన్ దేశాలు కూడా ఈ సంక్షోభాన్ని త్వరగా ముగించాలని వాషింగ్టన్‌ను కోరినట్టు తెలుస్తోంది.మరోవైపు.. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య దాడులు మంగళవారంతో ఐదోరోజుకు చేరుకున్నాయి. ఇరువైపులా దాడులు ఉద్ధృతం చేస్తున్నాయి. దీంతో టెహ్రాన్‌లోని తమ దేశ పౌరులను వెంటనే ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయాలని ట్రంప్ ఆదేశించారు. కెనడాలోని జీ-7 సదస్సుకు వెళ్లిన ట్రంప్ ఒకరోజు ముందుగానే అర్ధాంతరంగా తన పర్యటనను ముగించుకుని అమెరికాకు తిరిగి వస్తున్నారు. ఆ వెనువెంటనే ఆయన జాతీయ భద్రతా మండలితో అత్యవసర సమావేశంలో పాల్గొంటారు. ఇదే సమయంలో ఇరాన్ అణ్వాయుధాలను మరిచిపోవాలంటూ ట్రంప్ సోషల్ మీడియాలో కుండబద్దలు కొట్టారు. డీల్‌పై సంతకాలు చేయాలని ఇరాన్‌కు తాను గట్టిగా చెప్పానని, ఇరాన్ వద్ద అణ్వాయుధం ఉండదని తాను మళ్లీ చెబుతున్నానని సోషల్ మీడియాలో ట్రంప్ పోస్ట్ చేశారు.ట్రంప్ సందేశం అనంతరం ఇరాన్ రాజధాని టెహ్రాన్, న్యూక్లియర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు కీలకంగా ఉన్న నతాంజ్‌లోనూ పేలుళ్ల వినిపించినట్టు ఇరాన్ మీడియా తెలిపింది. అటు ఇజ్రాయెల్ భూభాగంపై ఇరాన్ క్షిపణి దాడులు జరపడంతో అర్ధరాత్రి దాటిన తర్వాత టెల్ అవివ్‌లో ఎయిర్ రెయిడ్ సైరెన్లు మోగాయి.

## ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ టాప్ కమాండర్ మృతి



ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనికి సన్నిహిత సైనిక సలహాదారుడుగా కూడా అలి షాద్మానీ ఉన్నారు. సెంట్రల్ టెహ్రాన్‌లో షాద్మానీ తలదాచుకున్నట్టు కచ్చితమైన సమాచారంలో దాడులు జరిరినట్టు ఐడీఎఫ్ తెలిపింది.జెరూసలేం: ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య యుద్ధం అంతకంతకూ తీవ్రమవుతోంది. టెహ్రాన్‌పై టెల్ అవీవ్ చేసిన తాజా దాడుల్లో ఇరాన్ టాప్ కమాండర్ అలి షాద్మాని మృతి చెందినట్టు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ (%×ణఖీ%) మంగళవారంనాడు ప్రకటించింది. ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనికి సన్నిహిత సైనిక సలహాదారుడుగా కూడా అలి షాద్మానీ ఉన్నారు. సెంట్రల్ టెహ్రాన్‌లో షాద్మానీ తలదాచుకున్నట్టు కచ్చితమైన సమాచారంతో దాడులు జరిపినట్టు ఐడీఎఫ్ తెలిపింది. ఇజ్రాయెల్‌పై క్షిపణి దాడులకు ఆయన నేతృత్వం వహిస్తున్నారని వెల్లడించింది. అయితే, అలీ షాద్మానీ మృతి వార్తను ఇరాన్ అధికారికంగా ధ్రువీకరించ లేదు.దీనికి ముందు, జీ-7 సదస్సులో ప్రపంచ నేతలు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. మధ్యప్రాశ్చంలో శాంతి, సుస్థిరతకు తాము కట్టుబడి ఉన్నామని ప్రకటిస్తూనే తనను తాను రక్షించుకునే హక్కు ఇజ్రాయెల్‌కు ఉందని ఆ ప్రకటన పేర్కొంది. ఇజ్రాయెల్ భద్రతకు తాము కట్టుబడి ఉన్నామని, పౌరుల రక్షణ చాలా కీలకమని తెలిపింది.మధ్యప్రాశ్చంలో అస్థిరత, టెర్రర్‌కు ఇరాన్ ప్రధాన కారణమవుతోందని జీ-7 దేశాలు ఆరోపించాయి. ఇరాన్ వద్ద అణ్వాయుధం ఉండకూడదని తాము పదేపదే చెబుతున్నామని, ఇరాన్ దాడులను విరమించుకోవాలని కోరాయి. యుద్ధ ప్రభావంతో అంతర్జాతీయ ఇంధన మార్కెట్‌పై ప్రభావం పడనుందని, అంతా అప్రమత్తంగా ఉండాలని జీ-7 దేశాలు సూచించాయి.

# అంగన్వాడీలలో అన్ని సౌకర్యాలు

**-పిల్లలకు అక్షరాభ్యాసం చేసిన సూపర్వైజర్ సంధ్యారాణి**





**హత్నూర, ప్రజాజ్వాల:**
అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయడంతో పాటు పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతు ందని ఐసిడిఎస్ సూపర్వైజర్ సంధ్యారాణి అన్నారు. మంగళవారం అత్నూరు మండలం బ్రాహ్మణగూడ అంగన్వాడీ కేంద్రంలోఈ సి సి డే బాలింతలకు గర్భిణీలకు పౌష్టికాహారం పై సమావేశం నిర్వహించారు .మూడు సంవత్సరాలు నిండిన పిల్లలకు అక్షరాభ్యాసం సూపర్వైజర్ సంధ్యారాణి చేయించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ పిల్లల ఎదుగుదలకు బాలింతలకు గర్భిణీలకు పౌష్టికాహారం క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు . అంగన్వాడి కేంద్రాలలో ఆటపాటలతో కూడిన మెరుగైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ కే అనసూయ గ్రామ పెద్దలు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నర్సాపూర్‌లో కాషాయం జెండా ఎగరడం ఖాయం

**-బిజెపి కార్యకర్తల జోలికొస్తే ఖబర్దార్**
**-కాంగ్రెస్ బిఆర్ఎస్ చేసిన అభివృద్ధి శూన్యం**
**-కాలుష్యం వద్దు స్థానిక ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి**
**-మెదక్ ఎంపీ రఘునందన్ రావు.**





**హత్నూర (ప్రజాజ్వాల):**
నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా కాషాయం పార్టీ జెండా ఎగరనుందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు జోష్యం చెప్పారు. మంగళవారం హత్నూర మండలం బోర పట్ల గ్రామంలో భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరించడంతోపాటు ఏర్పాటు చేసిన సమావేశానికి ఎంపీ రఘునందన్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ.. నర్సాపూర్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ గ్రామ గ్రామాన అభివృద్ధి చెందిందని వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాషాయం జెండా ఎగరవేయడం పక్క అన్నారు. కొంతమంది బడా నాయకులు బిజెపి కార్యకర్తలను బెదిరించాలని చూస్తే ఖబర్దార్ అని హెచ్చరించారు. కార్యకర్తల జోలికొస్తే తాను ప్రత్యక్షంగా ప్రతి గ్రామానికి వచ్చి నిలబడతానని తెలిపారు. బోర పట్ల గ్రామ శివారులోని పరిశ్రమ కాలుష్యాన్ని వెదజల్లుతూ పరిశ్రమను విస్తరించుకుంటుందే తప్ప స్థానికులకు ఉద్యోగాలు కల్పించడంతో వివక్ష చూపుతుందన్నారు. బోరుపట్ల గ్రామస్తులకు ఉద్యోగాలను వెంటనే పర్మినెంట్ చేయాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమానికి తాను పూనుకుంటానని ఎంపీ పేర్కొన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో గ్రామాలు అభివృద్ధి చెందలేదు కానీ అవినీతి పెరిగిపోయిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలకులు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయడంలో విఫలం చెందారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా ఏంటో తెలుస్తుంది అన్నారు. సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి ఎంపీపీ లను సైతం కైవసం చేసుకుంటామని పేర్కొన్నారు. బిజెపి పార్టీ వారన సైన్యంలో యువత ఉందని యువత తలుచుకుంటే సాధ్యం కానిది లేదన్నారు. కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీ నుండి బోరుపట్ల లింగాపూర్ గ్రామాలకు చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఎంపీ రఘునందరావు సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అధ్యక్షులు మల్లేశం గౌడ్, మండల శాఖ అధ్యక్షులు నాగ ప్రభు గౌడ్, నాయకులు మహేష్, సురేష్, నాగరాజుగౌడ్, సతీష్, కమలాకర్, తో పాటు వివిధ మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కూన శ్రీశైలం గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన ట్రస్మా సభ్యులు

**-రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి ఆధ్వర్యంలో సన్మానం**



**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:**
కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ జన్మదిన సందర్భంగా మంగళవారం ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి గారి ఆధ్వర్యంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వారికి శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు డేనియల్ రాజ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బోసాని బాలరాజు, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ జి.ఎస్ రాజు ,సీనియర్ కరస్పాండెంట్ జానకి రాములు, కుత్బుల్లాపూర్ ట్రస్మా అధ్యక్షులు శ్రీనివాస చారి, ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి, నర్సిరెడ్డి , కోశాధికారి శ్రీకాంత్, ఉపాధ్యక్షులు బల్వంత్, రామ్ లక్ష్మణ్ రెడ్డి, లక్ష్మి కాంత్ రెడ్డి మొదలగున వారు పాల్గొన్నారు.

# తొర్రూర్ నుంచి పర్యాటక కేంద్రాలకు ఆర్టిసి ప్రత్యేక సర్వీస్

**-27న కిన్నెరసాని డ్యామ్, భద్రాచలం, మారెడుమిల్లికి ప్రత్యేక బస్సు**
**-తొర్రూర్ డిపో మేనేజర్ వి పద్మావతి ప్రకటన**






**పాలకుర్తి, ప్రజాజ్వాల:**
తొర్రూర్ పట్టణం నుంచి ఈనెల 27 శుక్రవారం రోజున కిన్నెరసాని డ్యామ్, భద్రాచలం, మారేడుమిల్లికు ప్రత్యేక బస్సు నడపబడును అని తొర్రూర్ డిపో మేనేజర్ వి పద్మావతి ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు. తొర్రూర్ నుండి ఉదయం 8గంటలకు బయలుదేరి కిన్నెరసాని డ్యామును చూసి అక్కడ నుండి భద్రాచలంకు బయలుదేరుతుందని, భద్రాచలం నుండి సాయంత్రం నాలుగు గంటలకు మారేడుమిల్లికు చేరుకొని అక్కడ రాత్రి బస చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. మారేడు మిల్లిలోని ప్రకృతి అందాలను చూసి ముఖ్యంగా పుష్ప 2 సినిమా షూటింగ్ స్పాట్లను చూసి 28న ఉదయం 10 గంటలకు అక్కడ నుండి బయలుదేరి తొర్రూర్ కి రాత్రి 8గంటలకు చేరుకుంటుందని, ఈ ప్రయాణానికి పెద్దలకు రూ.1200లు, పిల్లలకు రూ.700లు చార్జీ నిర్ణయించబడినదని పేర్కొన్నారు. అదేవిధంగా తొర్రూర్ నుండి శ్రీశైలం నాగార్జునసాగర్ డ్యాంకు ప్రత్యేక ప్యాకేజీ ద్వారా సూపర్ లగ్జరీ బస్సు నడపబడుతుందని, ఈ ప్రయాణానికి పెద్దలకు రూ.1400లు, పిల్లలకు రూ. 800లు చార్జీ నిర్ణయించబడినదని, తొర్రూర్ నుండి ద్వారకా తిరుమల, అన్నవరం సింహాచలం, కైలాసగిరి, ఆర్కే బీచ్ లకు సూపర్ లగ్జరీ బస్సు ప్రత్యేక ప్యాకేజీ ద్వారా పెద్దలకు రూ.1999లు, పిల్లలకు రూ.1100లు చార్జీ నిర్ణయించబడినదని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9959226053, 9703218245, 80744 74984ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చని ప్రకటనలో పేర్కొన్నారు.

# నవీన్ నికోలస్‌కు శుభాకాంక్షలు తెలిపిన ట్రస్మా సభ్యులు

**రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి ఆధ్వర్యంలో సత్కారం**



**హైదరాబాద్, ప్రజాజ్వాల:**
పాఠశాల విద్యాశాఖ సంచాలకులు, సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన నవీన్ నికోలస్ ను మంగళవారం ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి ఆధ్వర్యంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు డేనియల్ రాజ్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు నాగరాజ్ గౌడ్, హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి శివరామకృష్ణ మొదలగు వారు పాల్గొన్నారు.

# కొలన్ హన్మంత్ రెడ్డి చొరవతో రోడ్డు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం



**కుత్బుల్లాపూర్,ప్రజాజ్వాల:**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ బాచుపల్లి పరిధిలోని 18 వ డివిజన్ సాయి అనురాగ్ కాలనీ రోడ్ నెంబర్ 7ఎ, రోడ్ నెంబర్ 7బి సీసీ రోడ్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూర్తిగా పాడవటంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని గత నెల సంప్రదించారు. వారి సమ్యసపై స్పందించి మున్సిపల్ ఫండ్స్ ద్వారా సీసీ రోడ్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి రూ.35,00,00 మంజూరు చేయించారు. మంగళవారం సీసీ రోడ్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ను ప్రారంభించారు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. అనంతరం కాలనీ వాసులు శాల్వాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతు కాలనీ కొరకు మరి కొన్ని మౌలిక సదుపాలయ కొరకు హన్మంతన్నకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో 18వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కోలన్ వీరేందర్ రెడ్డి, ఎన్ఎంసి అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కోలన్ జీవన్ రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి సెక్రటరీ కోలన్ బాల్ రెడ్డి, డివిజన్ రాజేందర్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు షబీర్, శ్రీనివాస్, కావ్య, శ్రీకాంత్, శ్రీధర్ గౌడ్, జితేందర్ రెడ్డి, రాజ్ కుమార్, హనుమంత్, నవీన్ కుమార్, జిత్తు , సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

# కూన శ్రీశైలం గౌడ్‌కు ప్రజాజ్వాల ఎడిటర్ సుగ్రీవుడు శుభాకాంక్షలు



**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాజ్వాల ఎడిటర్ సీనియర్ జర్నలిస్ట్ మాదగారి సుగ్రీవుడు ముదిరాజ్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సుగ్రీవుడిని ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్న శ్రీశైలం గౌడ్ ధన్యవాదాలు తెలిపారు.

# బడ్జెట్ పాఠశాలకు సహకరించండి

**-డీఈఓకు ట్రస్మా వినతి**



**మేడ్చల్ ,ప్రజాజ్వాల:**
బడ్జెట్ స్కూళ్ల సమస్యలను దృష్టిలో పెట్టుకొని పాఠశాల యాజమాన్యాలకు సహకరించాలని మేడ్చల్ జిల్లా విద్యాశాఖ అధికారిని ట్రస్మా నేతలు కోరారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో డీఈఓ విజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. తస్మా నూతన కమిటీ అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, కోశాధికారి గిరిబాబులు ఈ సందర్భంగా ఆమెను సత్కరించారు. అనంతరం ట్రస్మా రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ రామేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ మధ్యకాలంలో బడ్జెట్ పాఠశాలను ఇబ్బందులు పెట్టే విధంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇబ్బడి ముబ్బడిగా పాఠశాలలు పుట్టుకొస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిపట్ల తల్లిదండ్రులు అప్రమత్తమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్మా జిల్లా నాయకులు గడ్డమీది బాలరాజు, వినోద్ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చేయూత



**పాలకుర్తి, ప్రజాజ్వాల:**
మానవసేవే మాధవ సేవ నినాదంతో కుటుంబ పెద్దను కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉంటున్న బాధిత సభ్యులకు అమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ చేయూత నిస్తుంది. అందులో భాగంగానే పాలకుర్తి మండలంలోని లక్ష్మీ నారాయణపురం గ్రామానికి చెందిన గుండవేని రంజిత్ కుమార్ అనారోగ్యంతో మృతిచెందగా మంగళవారం వారి కుటుంబసభ్యులను పరామర్శించి అమ్మచారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 25 కేజీల బియ్యం ,కూరగాయలు నిత్యావసరాలు అందజేశారు. తాళ్ళపల్లి సాయి మానస్ జన్మదిన సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, ఈ కార్యక్రమానికి సహకరించినందుకు వారికి ట్రస్ట్ ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్, జనరల్ సెక్రటరీ జీడి హరీష్, కోశాధికారి ఒర్రె కుమారస్వామి, ట్రస్ట్ ప్రతినిధులు తాళ్ళపల్లి రత్నాకర్ పెండ్లి భాస్కర్, మృతుడి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# కేవలం ఆర్ అండ్ బి అనుమతులు చెల్లవు ఆకుల సతీష్




**నిజాంపేట్, ప్రజాజ్వాల:**
హోర్డింగ్స్ ఏర్పాటు చేయడానికి పిల్లర్స్ పోల్ నిర్మాణం కోసం మున్సిపల్ అనుమతి తీసుకోవాలని, కార్పొరేషన్ కి టాక్స్ తప్పనిసరిగా చెల్లించి అనుమతులు తీసుకోవాలని ఆకుల సతీష్ ఆధ్వర్యంలో నాయకులు సూచించారు.

గత రెండు సంవత్సరాల నుంచి కొత్త హోర్డింగ్స్ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వరాదని ఉత్తర్వులు కూడా ఉన్నాయని, స్థానిక సంస్థల పరిధుల్లోని హోర్డింగ్‌లకు కొత్త అనుమతులుగానీ, గతంలోని అనుమతులకు రెన్యువల్‌గానీ చేయెుద్దంటూ గత ఏడాది మార్చి 5న సీడీఎంఏ నుంచి మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు సర్క్యులర్ జారీ చేయబడిందని పేర్కొన్నారు. హోర్డింగ్‌ల ద్వారా స్థానిక సంస్థలకు వచ్చే ఆదాయం తక్కువగా ఉన్నందున వాటిని సవరించాల్సి ఉందని, అందుకే అనుమతులు పొందిన హోర్డింగ్‌లకు రెన్యువల్ చేయెుద్దని ఆదేశాలున్నాయని గుర్తుచేశారు.



పాలకుర్తి సీఐగా వంగాలి జానకిరామ్ రెడ్డి నియామకం. సిద్దిపేట కమిషనరేట్ టాస్క్ ఫోర్స్ సిఐగా పనిచేసిన జానకి రామ్ రెడ్డి.

పాలకుర్తి ప్రజాజ్వాల:

## తెలంగాణకు మరో ఐదు రోజుల పాటు వర్ష సూచన.. ఆ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్!



**హైదరాబాద్ – ప్రజాజ్వాల ప్రతినిధి**

రానున్న ఐదు రోజుల పాటు తెలంగాణలో వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. నైరుతి బంగ్లాదేశ్, దాన్ని ఆనుకొని ఉన్న పశ్చిమ బెంగాల్‌లోని గంగా తీరప్రాంతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా ఈ వర్షాలు కురువనున్నాయని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. దీని ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి తెలిక పాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. నైరుతి బంగ్లాదేశ్, దాన్ని ఆనుకొని ఉన్న పశ్చిమ బెంగాల్‌లోని గంగా తీరప్రాంతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా తెలంగాణ రాష్ట్రంలో రానున్న మరో ఐదు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. ఈ అల్పపీడనం కారణంతో రాష్ట్రంలోని పలు జిల్లాలో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాలతో పాటు గంటలకు 30 నుంచి 40 కిలో మీటలర్ల వేగంతో ఈదురుగాలులు కూడా వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. కాగా మంగళవారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతవరణ శాఖ తెలిపింది. వర్షాలతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు కూడా వీచే అవకాశాలున్నాయని పేర్కొంది. ఇక బుధవారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని స్పష్టం చేసింది. గురువారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మల్కాజ్‌గిరి, సంగారెడ్డి, వికారాబాద్, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో మోస్తరు నుంచి తెలికపాటి వర్షాలు కురువడంతో పాటు ఈదురుగాలులు కూడా వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. మరోవైపు శనివారం హైదరాబాద్ సమా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ పేర్కొంది.

## సూర్యాపేట జిల్లాలో సినిమాను తలపించిన సీన్.. గాల్లో ఎగిరి కాలువ దాటిన లారీ! ఆశ్చర్యపోయిన జనం!

**హైదరాబాద్ – ప్రజాజ్వాల ప్రతినిధి**



సాధారణంగా వాహనాలు గాల్లో ఎగురుతూ దూసుకెళ్లడం మనం సినిమాల్లో చూస్తుంటాం, ఇవన్నీ సినిమాల్లోనే సాధ్యం అనుకుంటాం. కానీ ఇలాంటి సీన్‌లు మన నిజ జీవితంతో కనిపిస్తే ఆశ్చర్యపోతాం. అయితే ఇక్కడ కొందరు వ్యక్తులకు కూడా అదే అనుభవం ఎదురైంది. అచ్చం సినిమాలో మాదిరిగానే భారీ లోడ్‌తో ఉన్న ఓ లారీ ఏకంగా పది అడుగుల వెడల్పున్న కాల్వను గాల్లో ఎగిరి దాటేసింది. ఇది చూసిన అక్కడున్న స్థానికులందరూ ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురయ్యారు. సాధారణంగా వాహనాలు గాల్లో ఎగురుతూ దూసుకెళ్లడం మనం సినిమాల్లో చూస్తుంటాం, ఇవన్నీ సినిమాల్లోనే సాధ్యం అనుకుంటాం. కానీ ఇలాంటి సీన్‌లు మన నిజ జీవితంతో కనిపిస్తే ఆశ్చర్యపోతాం. అయితే సూర్యాపేట జిల్లాలో నిజంగానే సినిమాను తలపించే సీన్ కనిపించింది. భారీలోడ్‌తో ఉన్న ఓ లారీ పది అడుగుల వెడల్పున్న కాల్వను గాల్లో ఎగిరి దాటేసింది. వివరాల్లోకి వెళితే.. సూర్యాపేట జిల్లా మేళ్లచెరువులోని ఒక ఫ్యాక్టరీ నుండి ఓ లారీ సిమెంట్ సంచులను లోడ్ చేసుకుని కోదాడ వైపుగా వెళ్తుంది. అయితే మార్గమధ్యలో కందిబండ సమీపంలో ఒక కొత్త వంతెన నిర్మాణంలో ఉంది. అయితే దీనికి ముందుగానే కొద్ది దూరంలో అధికారులు డైవర్షన్ బోర్డును ఏర్పాటు చేశారు. అయితే రాత్రి సమయం కావడంతో అది గమనించిన లారీ డ్రైవర్ రోడ్డుపై ఉన్న మట్టిదిబ్బలను దాటుకుంటూ వేగంగా ముందుకు దూసుకెళ్లాడు. అయితే రహదారిపై వంతెన నిర్మాణ ప్రాంతానికి ముందు బాగంలో ఎగువ నుంచి వచ్చే వాగు నీటిని మళ్లించేందుకు అధికారులు రోడ్డును తవ్వి ఓ కాల్వ తీశారు. ఈ కాల్వ సుమారు 10 అడుగుల వెడల్పు, 25 అడుగుల లోతు ఉంటుంది. అయితే అప్పటికే వేగంగా వస్తున్న లారీ డ్రైవర్ దగ్గరకు వచ్చాక అక్కడ కాలువ ఉందని గమనించాడు. అప్పుడు బ్రేక్ వేస్తే లారీ అదుపుతప్పి ప్రమాదం జరిగే పరిస్థితి ఉండడంతో చేసేదేమి లేక, వేగాన్ని మరింత పెంచాడు. దీంతో ఫుల్ స్పీడ్‌లో ఉన్న లారీ ఎగిరి కాలువ అవతల వైపుకు దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో వాహనం టైర్ల బేస్‌లు, క్యాంబర్ ప్లేట్లు, డీజిల్ ట్యాంక్ దెబ్బతిన్నాయి. అదృష్టవశాత్తూ, డ్రైవర్ స్వల్ప గాయాలతో తప్పించుకున్నాడు. అయితే లారీ గాల్లో ఎగిరి కాలువ దాటడాన్ని చూసి అక్కడి జనం అంతా ఒక్కసారిగా షాక్ అయ్యారు. లారీ అలా ఎలా వెల్లిందబ్బా అని ఆశ్చర్యానికి గురయ్యారు. అయితే ఎలాంటి ప్రమాదం జరగకుండా లారీ కాలువ దాటడంతో పెను ప్రమాదం తప్పిందని.. అలా కాకుండా భారీ లోడ్‌తో ఉన్న లారీ అదుపుతప్పి కాలువలో పడి ఉంటే పెను ప్రమాదం జరిగిం ఉండేదని స్థానికులు చెబుతున్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ జన్మదిన వేడుకలు












**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరంలో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు రక్తదానం చేశారు. సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి కూన శ్రీశైలం గౌడ్ జన్మదిన వేడుకలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజకీయ ప్రముఖులు, పార్టీ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకులు, సంక్షేమా సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు,జిల్లా పరిషత్ నాయకులు, బీసీ సెల్ నాయకులు,ఎస్ సి సెల్ నాయకులు, ఎస్ టీ సెల్, మైనారిటీ సెల్ నాయకులు, కౌన్సిలర్స్, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, నియోజకవర్గ ప్రజలు కేక్ కట్ చేయించి శాలువాలతో సత్కారించి బొకేలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు..

# భవిత సెంటర్లో ఘనంగా దివ్యాంగ విద్యార్థుల అక్షరాభ్యాసం

**పాలకుర్తి, ప్రజాజ్వాల:**

ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని భవిత సెంటర్లో ప్రత్యేక విద్య ఉపాధ్యాయురాలు ఇందిర అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య పాల్గొని దివ్యాంగ విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. ప్రత్యేక విద్య బోధిస్తూ వారికి ప్రత్యేకమైన వస్తువులతో విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయులను ప్రశంసించారు. దివ్యాంగులు అన్ని రంగాలలో సాధారణ వ్యక్తులతో పోటీపడి ముందుంటున్నారని తెలిపారు. దివ్యాంగులకు మంచి ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. దివ్యాంగ విద్యార్థులను పాఠశాలలో చేర్పి సాధారణ విద్యార్థులతో సమానంగా విద్యా బుద్ధులు నేర్చుకునే విధంగా ప్రయత్నం చేయాలని అన్నారు. వారికి ప్రతి నెల 550 రూపాయల అలవెన్స్ వస్తుందని తెలిపారు. పూర్తిగా లేవలేకుండా నడవలేని విద్యార్థులను ఇంటి వద్ద హోమ్ బేస్ ఎడ్యుకేషన్ ఇవ్వడం జరుగుతుందని, పాలకుర్తి భవిత సెంటర్లో ప్రతి గురువారము శారీరకవైకల్యం గల విద్యార్థులకు ఉచితంగా ఫిజియోథెరపీ చేస్తున్నామని తెలిపారు. మండలంలోని 18 సంవత్సరాల లోపు ఉన్న దివ్యాంగులకు ఉచితంగా విద్య నేర్పి, ఉచిత పాఠ్య పుస్తకాలు, ఉచిత నోటు పుస్తకాలు, రెండు జతల



స్కూల్ యూనిఫార్మ్స్ అందిస్తామని తెలిపారు. భవిత సెంటర్ కి వచ్చే విద్యార్థులకు ట్రాన్స్పోర్ట్ అలవెన్స్ తో పాటు తల్లిదండ్రులకు ఒకరికి ఎస్కార్ట్ అలవెన్స్ కూడా అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి వచ్చిన దివ్యాంగ విద్యార్థులకు స్వీట్లు,బిస్కెట్లు, పండ్లు అందించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పాయం శోభారాణి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిదురాల శ్రీనివాస్, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్ రాజశేఖర్, విజయేందర్, తాడూర్ రమేష్,ఎం ఆర్ సి సిబ్బంది అరుణ, కిషన్, సరేష్ ,సాంబయ్య, మల్లేష్, వీరస్వామి, మల్లికాంబ దివ్యాంగ విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ తొందరలోనే పడిపోతుంది

### –లేగా రాంమోహన్ రెడ్డి

### పాలకుర్తి మండల బిజెపి సంకల్ప సభ మండల అధ్యక్షుడు మారం రవి కుమార్ అధ్యక్షతన నిర్వహణ



**పాలకుర్తి, ప్రజాజ్వాల:**

ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో వికసిత్ భారత్ అమృత కాలం సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమానికి 11ఏళ్ళు పూర్తి అయిన సందర్భంగా మంగళవారం మండల కేంద్రం లోని సోమేశ్వర ఫంక్షన్ హాల్ లో సంకల్ప సభ నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగా రాంమోహన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో భారతదేశం అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడుతుందని అన్నారు. నరేంద్ర మోడీ 11 సంవత్సరాలలో మన దేశాన్ని ఎంతో అభివృద్ధి చేశారని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రతి పథకం పేద ప్రజలకు అండగా నిలుస్తుందని ఆయన అన్నారు. అలాగే ప్రతి కార్యకర్త నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి తేస్తున్న పథకాలను గడపగడపకు వివరించాలని అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తొందరలోనే పడిపోతుందని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ప్రజలకు అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఏ విధంగా నమ్మడం లేదని అన్నారు. నరేంద్ర మోడీ ఇస్తున్న మూడు నెలల రేషన్ బియ్యాన్ని మేమే ఇస్తున్నట్టు గొప్పలు చెప్పుకున్న ప్రజలు ఈ విషయాన్ని నమ్మడం లేదని అన్నారు.

ఇంకా టిఆర్ఎస్ పార్టీకి ప్రజలు ఎప్పటికీ ఓటు వేయారాని వారు పరిపాలించిన పది సంవత్సరాలలో పేద ప్రజల సొమ్ముతో కోట్ల సంపాద చేసుకొని ఉన్నారు అని కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రోగ్రామ్ కన్వీనర్ బాగాల నవీన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి కడుద్దుల నిరంజన్ రెడ్డి, జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్, దుంపల సంపత్ ,పట్టణ అధ్యక్షులు పబ్బా సంతోష్,తాజా మాజీ ఎంపిటిసి కొడిశాల యాదగిరి, ఎఫ్ఎస్ సిఎస్ డైరెక్టర్ ఈర్ల రాజు ,ప్రధాన కార్యదర్శులు పెనుగొండ సోమేశ్వర్ ,వేల్పుల దేవరాజు , బీజేవైఎం జిల్లా నాయకులు పూజారి మహేష్, సీనియర్ నాయకులు నునావత్ శంకర్ ,భాధవత్ భాస్కర్, శ్రీనివాస్,ఉప్పలయ్య,రాజు,అశోక్,రవి, పాల్గొన్నారు.

# గిరిజన తండాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోంది

### –టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డి

**జనగామ జిల్లా, ప్రజాజ్వాల:**

గిరిజన తండాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని, చిన్న వయసులోనే ప్రజల నాడి తెలుసుకొని వారికోసం నిబద్ధంగా పనిచేస్తున్న నాయకురాలు మన ఎమ్మెల్యే యశస్విని అని టిపిసిసి ఉపాధ్యక్షురాలు నియోజకవర్గం ఇంచార్జి ఝాన్సీరెడ్డి అన్నారు. మంగళవారం దేవరుప్పుల మండలంలోని ధరావత్ తండా, బంజర,చిన్న మడూర్ గ్రామాల్లో పల్లెబాట కార్యక్రమంలో టిపిసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి పాల్గొన్నారు. అంతకుముందు డప్పుచప్పుళ్ళతో,మహిళలు కోలాటలు ఆడుతూ పూల వర్షం కురిపిస్తూ ఘనంగా స్వాగతం పలికారు.

కాసేపు గిరిజనులతో కలిసి డాన్సులు చేసిన ఝాన్సీరెడ్డి. అనంతరం కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన ప్రతీ పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని,ఇంకా మన ఎమ్మెల్యే నలభై సంవత్సరాలు ఇక్కడే ఉంటుందని,ప్రతీ కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి రాబోయే స్థానిక ఎన్నికల్లో సర్పంచులను, ఎంపిటిసిలను,జెడ్పీటీసీని గెలిపించుకుంటే గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందని,అందుకు మిమ్మల్ని గెలిపించుకునే బాధ్యత మాదని, ఓటెసి గెలిపించే బాధ్యత మీదని,మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు ఉప్పుల సురేష్ బాబు,పాలకుర్తి




నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు ధరావత్ రాజేశ్ నాయక్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వడ్లకొండ తార,మండల యూత్ అధ్యక్షుడు పులిగిళ్ల వెంకన్న,కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్.సోమేశ్వరరావు,కాసారపు ధర్మారెడ్డి,మైనారిటీ సెల్ అధ్యక్షుడు మహ్మద్ రసూల్,గ్రామ శాఖ అధ్యక్షుడు మండల నాయకులు మహ్మద్ జాకీర్, ఓడపెల్లి రవి,తోటకూరి పాండు కృష్ణ,బోనగిరి యాకస్వామి,బానోత్ రామచంద్ర నాయక్, ఎన్ఎస్ యుఐ అధ్యక్షుడు కొంగరి ఉమేష్,రవి,గంగరాజు,ఆయా గ్రామాల అధ్యక్షులు,నాయకులు,యూత్ నాయకులు,మహిళా నాయకురాళ్లు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



## బెంగళూరు తొక్కిసలాటపై వేడెక్కిన రాజకీయ రగడ.. సీఎం, డిప్యూటీ సీఎం రాజీనామా చేయాలంటోన్న బీజేపీ

బెంగళూరు చిన్నస్వామి స్టేడియం తొక్కిసలాట ఘటనపై పొలిటికల్ రగడ కొనసాగుతూనే ఉంది. సీఎం, డిప్యూటీ సీఎం రాజీనామా చేయాలంటూ బీజేపీ ఆందోళనకు దిగింది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఇద్దరూ రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది.బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం దగ్గర జరిగిన తొక్కిసలాట ఘటనకు కర్నాటక ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని బీజేపీ డిమాండ్ చేసింది. ఎలాంటి ముందస్తు చర్యలు చేపట్టకుండా ఆర్?సీబీ విజయోత్సవాలను నిర్వహించిందని మండిపడింది. ఇలాంటి కార్యక్రమాలకు అభిమానులు పెద్దఎత్తున తరలివస్తారని తెలిసిన కూడా కనీస ఏర్పాట్లపై కాంగ్రెస్ సర్కార్ దృష్టిపెట్టలేదంటూ మండిపడ్డారు.సిద్ధరామయ్య ప్రభుత్వంపై బిజెపి తన విమర్శలను తీవ్రతరం చేసింది. ఇది తీవ్ర నిర్లక్ష్యం అని ఆరోపించింది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఇద్దరూ రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది.ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు ఆర్ అశోక్ లేఖ..కర్ణాటక అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు ఆర్. అశోక్ కూడా ముఖ్యమంత్రికి లేఖ రాస్తూ, రాష్ట్ర శాసనసభ మూడు రోజుల అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషాదానికి గల కారణాలు, ప్రజా భద్రతా మౌలిక సదుపాయాలను బలోపేతం చేయవలసిన తక్షణ ఆవశ్యకతపై వివరణాత్మక చర్చ నిర్వహించడం లక్ష్యమని ఆయన అన్నారు.

జనసమూహ నియంత్రణలో లోపాలు, పరిపాలన పరిస్థితిని తప్పుగా నిర్వహించడంపై అశోక్ తన లేఖలో తీవ్రమైన ఆందోళనలను లేవనెత్తారు. “ప్రభుత్వం సంఘటన తర్వాత తీసుకున్న చర్యలపై ప్రజల్లో ఆందోళన, అపనమ్మకం పెరుగుతోంది. పారదర్శకతకు బదులుగా, దిగువ స్థాయి అధికారులను బలిపశువులను చేస్తూ ప్రభావవంతమైన వ్యక్తులను రక్షించే ప్రయత్నాలను మనం చూస్తున్నాం” అని ఆయన పేర్కొన్నారు.

## ఆర్సీబీ చెత్త రికార్డ్ సేఫ్.. పరువు కాపాడుకున్న డేవిడ్ వార్నర్ టీం.. అదేంటో తెలుసా?



మేజర్ లీగ్ క్రికెట్‌లో సియాటిల్ ఓర్కాస్ జట్టు 27 పరుగులకు 7 వికెట్లు కోల్పోయి రికార్డును చెరిపేస్తుందని సంకేతాలు ఇచ్చింది. కానీ చివరికి 60 పరుగులు చేయగలిగింది. దీంతో, 8 సంవత్సరాల క్రితం రాసిన అధ్వాన్నమైన రికార్డు ఇప్పటికీ పేలవమైన రికార్డుగానే మిగిలిపోయింది. అమెరికాలో జరుగుతున్న మేజర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌లో 7వ మ్యాచ్‌లో సియాటిల్ ఓర్కాస్ పేలవమైన ప్రదర్శన చేసింది . కాలిఫోర్నియాలోని ఓక్లాండ్ కొలిసియం స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో టెక్సాస్ సూపర్ కింగ్స్ వర్సెస్ సియాటిల్ ఓర్కాస్ తలపడ్డాయి. టాస్ గెలిచిన సియాటిల్ ఓర్కాస్ కెప్టెన్ హెన్రిక్ క్లాసెన్ బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. దీని ప్రకారం, మొదట బ్యాటింగ్ చేసిన టెక్సాస్ సూపర్ కింగ్స్ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 153 పరుగులు చేసింది. ఈ సులభమైన లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో సియాటిల్ ఓర్కాస్ బ్యాట్స్‌మెన్ వరుసగా వికెట్లు కోల్పోయింది. ఓపెనర్ డేవిడ్ వార్నర్ 9 పరుగులకు ఔట్ కాగా, కైల్ మేయర్స్ (0) డకౌట్ అయ్యాడు. ఆ తర్వాత, స్టీవ్ టేలర్ (4) కూడా ఔటయ్యాడు. తొలి షాక్ నుంచి వారు కోలుకోకముందే, సియాటిల్ ఓర్కాస్ కెప్టెన్ హెన్రిక్ క్లాసెన్ (0) క్లీన్ బౌల్డ్ అయ్యాడు. ఆ తర్వాత, సికందర్ రజా 4 పరుగులు చేయగా, సుజిత్ నాయక్ 5 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఫలితంగా, వారు కేవలం 27 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడ్డారు. ఈ దశలో క్రీజులో ఆరోన్ జోన్స్ 17 బంతుల్లో 17 పరుగులు చేసి జట్టు మొత్తాన్ని 50 దాటించాడు. చివరికి, సియాటిల్ ఓర్కాస్ 60 పరుగులకే ఆలౌట్ అయింది, మేజర్ లీగ్ క్రికెట్ 2025 టోర్నమెంట్‌లో స్వల్ప స్కోరుకే ఆలౌట్ అయిన జట్టుగా నిలిచింది. టెక్సాస్ సూపర్ కింగ్స్ తరపున జియా ఉల్ హక్, నాంద్రే బర్గర్ వర్సెస్ నూర్ అహ్మద్ మెరిశారు. టెక్సాస్ సూపర్ కింగ్స్ 93 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. ఇదిలా ఉండగా, మేజర్ లీగ్ క్రికెట్‌లో సియాటిల్ ఓర్కాస్ జట్టు 27 పరుగులకు 7 వికెట్లు కోల్పోయి %=జదీ% రికార్డును చెరిపేస్తుందని సంకేతాలు ఇచ్చింది. కానీ చివరికి 60 పరుగులు చేయగలిగింది. దీంతో, 8 సంవత్సరాల క్రితం %=జదీ% రాసిన అధ్వాన్నమైన రికార్డు ఇప్పటికీ పేలవమైన రికార్డుగానే మిగిలిపోయింది.

## ఇదేందయ్యా అశ్విన్.. బాల్ ట్యాంపరింగ్‌తో ఇలా అడ్డంగా బుక్కయ్యావేంది?



తమిళనాడు ప్రీమియర్ లీగ్ మ్యాచ్‌ల సమయంలో రాత్రిపూట మంచు సమస్యను అధిగమించడానికి, తమిళనాడు క్రికెట్ అసోసియేషన్ అందించిన తువ్వాలను ఉపయోగించి బంతిని ఆరబెట్టాల్సి ఉంటుంది. ఇది అంపైర్ ముందే చేయాలి. అయితే, అశ్విన్ టీం ఇందులో విఫలమైందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. రవిచంద్రన్ అశ్విన్ బాల్ ట్యాంపరింగ్ ఆరోపణలు ఎదుర్కొన్నాడు. తమిళనాడు ప్రీమియర్ లీగ్ 2025లో మధురై పాంథర్స్ జట్టు బాల్ ట్యాంపరింగ్‌కు పాల్పడిందని ఆరోపించింది. జూన్ 14న జరిగిన మ్యాచ్‌లో అశ్విన్ జట్టు దిండిగల్ డ్రాగన్స్ ఇలా చేశారని ఆరోపించింది. ఈ విషయంలో %చీూా%కి అధికారిక ఫిర్యాదు అందింది. ఆ తర్వాత, లీగ్ నిర్వాహకులు మధురై నుంచి ఆధారాలు కోరింది. జూన్ 14న జరిగిన మ్యాచ్‌లో దిండిగల్ తొమ్మిది వికెట్ల తేడాతో మధురైని ఓడించింది. ఈ మ్యాచ్‌కు ముందు వర్షం పడింది. ముందుగా ఆడుతున్నప్పుడు మధురై ఎనిమిది వికెట్లకు 150 పరుగులు చేసింది. దిండిగల్ కేవలం 12.3 ఓవర్లలోనే లక్ష్యాన్ని చేరుకుంది. అశ్విన్ ఓపెనర్‌గా 49 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. దిండిగల్ ఆటగాళ్లు రసాయ నాలతో తువ్వాలు ఉపయోగించి బంతిని దెబ్బతీశారని మధురై దాఖలు చేసిన ఫిర్యాదులో పేర్కొంది. దీనివల్ల బంతి బరువుగా మారింది. అది బ్యాట్‌ను తాకినప్పుడు లోహాన్ని తాకినట్లుగా శబ్దం వచ్చింది. దీని గురించి ప్రసన్న కన్నన్ ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌తో మాట్లాడుతూ, ప్రత్యర్థి ఆటగాళ్లు ఫిర్యాదు దాఖలు చేశారు. దానిని మేం అంగీకరించాం. మ్యాచ్ జరిగిన 24 గంటల్లోపు వారు ఫిర్యాదు చేశారు. మేం దానిని అంగీకరించాం. ఆరోపణల కు సంబంధించి ఆధారాలు అందించమని వారిని కోరాం. ఈ ఆరోపణలలో నిజం ఉంటే, మేం స్వతంత్ర కమిటీని ఏర్పాటు చేస్తాం. తగినంత ఆధారాలు లేకుండా ఒక ఆటగాడు, ఫ్రాంచైజీపై ఆరోపణలు చేయడం తప్పు. వారు ఎటువంటి ఆధారాలు అందించకపోతే, మధురై శిక్షను ఎదుర్కోవలసి ఉంటుందని తెలిపారు. మ్యాచ్‌ల సమయంలో రాత్రిపూట మంచు సమస్యను అధిగమించడానికి, తమిళనాడు క్రికెట్ అసోసియేషన్ అందించిన తువ్వాలను ఉపయోగించి బంతిని ఆరబెట్టాలి. ఇది అంపైర్ ముందు చేయాలి. అందించిన తువ్వాలతో మాత్రమే వారు బంతిని తుడవాలని కన్నన్ అన్నారు. సిక్స్ కొట్టినప్పుడల్లా లేదా వికెట్ పడినప్పుడు లేదా ఓవర్ల మధ్య విరామం ఉన్నప్పుడు, అంపైర్లు నిరంతరం బంతిని తనిఖీ చేస్తుంటారు. మ్యాచ్ సమయంలో బంతితో వారికి ఎటువంటి సమస్య కనిపించలేదు. మధురై ఫ్రాంచైజీ తరపున, మహేష్ ఫిర్యాదు పంపారు. దిండిగల్ డ్రాగన్స్‌తో జరిగిన మా ఇటీవలి మ్యాచ్‌లో బాల్ ట్యాంపరింగ్ జరిగినట్లు తీవ్రమైన సంఘటన జరిగిందని అందులో ఉంది. పదే పదే హెచ్చరికలు జారీ చేసినప్పటికీ, దిండిగల్ జట్టు రసాయనాలతో పూసిన తువ్వాలతో బంతిని బహిరంగంగా పాడుచేసిందంటూ ఆరోపణలు గుప్పించింది.

## “రిటైర్మెంట్ ప్రకటించి, డబ్బు వెనకేసుకో..!”: ఓ సీనియర్ క్రికెటర్ సలహా ఇచ్చాడంటోన్న కరుణ్ నాయర్



కరుణ్ నాయర్ కెరీర్ ఒక దురదృష్టకరమైన ఉదాహరణ. ట్రిపుల్ సెంచరీ చేసిన తర్వాత కూడా అతను జట్టులో స్థానం నిలబెట్టుకోలేకపోయాడు. ఒక సీనియర్ ఆటగాడు అతనికి “రిటైర్ అయి, డబ్బు వెనకేసుకో” అని సలహా ఇవ్వడం, క్రికెట్‌లో కరుణ్ నాయర్ ఎదుర్కొన్న నిరాశను, ఒత్తిడిని సూచిస్తుంది.క్రికెట్‌లో అదృష్టం, ప్రతిభ రెండూ ముఖ్యమే. కొందరు ఆటగాళ్లకు రెండు కలిసొస్తే, మరికొందరికి ప్రతిభ ఉన్నా అదృష్టం దక్కదు. అలాంటి దురదృష్టవంతుల్లో కరుణ్ నాయర్ ఒకరు. భారత టెస్టు క్రికెట్‌లో ట్రిపుల్ సెంచరీ సాధించిన రెండో ఆటగాడిగా చరిత్ర సృష్టించిన కరుణ్ నాయర్ కెరీర్ అనూహ్యంగా పతనమైంది. ఇటీవల, కరుణ్ నాయర్ చేసిన ఒక సంచలన వ్యాఖ్య భారత క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఒక సీనియర్ భారత క్రికెటర్ తనను “రిటైర్ అయి, డబ్బు వెనకేసుకో” అని సలహా ఇచ్చాడని నాయర్ వెల్లడించాడు.

ట్రిపుల్ సెంచరీ నుంచి తెరమరుగు..2016లో చెన్నైలో ఇంగ్లాండ్‌పై కరుణ్ నాయర్ 303 పరుగులు చేసి అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఈ ఇన్నింగ్స్ తర్వాత అతని కెరీర్ సుదీర్ఘకాలం ఉంటుందని అంతా భావించారు. కానీ, ఆ తర్వాత అతను కేవలం 3 టెస్టులు మాత్రమే ఆడాడు. ఆస్ట్రేలియాతో జరిగిన ఒక టెస్టులో విఫలమయ్యాడు. ఆ తర్వాత టీమ్‌లో చోటు కోల్పోయాడు. అప్పటినుంచి అతను తిరిగి భారత జట్టులోకి రాలేకపోయాడు.7 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత కరుణ్ నాయర్ భారత టెస్ట్ జట్టులోకి తిరిగి వచ్చాడు. చాలా కాలం తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌లోకి తిరిగి రావడం అంత సులభం కాదు, కానీ నాయర్ ఈ ఘనతను సాధించాడు. జూన్ 20 నుంచి ఇంగ్లాండ్‌తో ప్రారంభమయ్యే ఐదు టెస్ట్‌ల సిరీస్‌కు ఎంపికైన నాయర్, ఈ సమయంలో ఒక అనుభవజ్ఞుడైన క్రికెటర్ తనకు రిటైర్ అయ్యి %ు%20 లీగ్‌లలో ఆడి డబ్బు సంపాదించమని సలహా ఇచ్చాడని వెల్లడించాడు.క్రికెట్ వర్గాల్లో చర్చ..కరుణ్ నాయర్ వ్యాఖ్యల తర్వాత భారత క్రికెట్ వర్గాల్లో పెద్ద చర్చ మొదలైంది. కొందరు నాయర్‌కు మద్దతుగా నిలిచి, అతనికి తగినన్ని అవకాశాలు లభించలేదని వాదించారు. మరికొందరు, క్రికెట్‌లో పోటీ ఎక్కువగా ఉంటుందని, అందరికీ అవకాశాలు లభించవని అన్నారు. ఏదేమైనా, ఈ సంఘటన భారత క్రికెట్‌లో ఆటగాళ్ళ కెరీర్, ఎంపికల గురించి కొన్ని గంభీరమైన ప్రశ్నలను లేవనెత్తుతోంది.భవిష్యత్తుపై కరుణ్ నాయర్ ఆశలు..ఈ వివాదం మధ్య కూడా, కరుణ్ నాయర్ క్రికెట్‌పై తన ఆశలను వదులుకోలేదు. అతను దేశవాళీ క్రికెట్‌లో ఆడుతూనే ఉన్నాడు. అవకాశం వస్తే మళ్ళీ భారత జట్టులో ఆడాలని ఆశిస్తున్నాడు.కరుణ్ నాయర్ కెరీర్ ఒక దురదృష్టకరమైన ఉదాహరణ. ట్రిపుల్ సెంచరీ చేసిన తర్వాత కూడా అతను జట్టులో స్థానం నిలబెట్టుకోలేకపోయాడు. ఒక సీనియర్ ఆటగాడు అతనికి “రిటైర్ అయి, డబ్బు వెనకేసుకో” అని సలహా ఇవ్వడం, క్రికెట్‌లో కరుణ్ నాయర్ ఎదుర్కొన్న నిరాశను, ఒత్తిడిని సూచిస్తుంది. ఈ సంఘటన భారత క్రికెట్‌లో ఎంపిక ప్రక్రియ, ఆటగాళ్ల భవిష్యత్తుపై మరింత పారదర్శకత అవసరాన్ని నొక్కి చెబుతోంది.

## ఒకే జట్టులో భారత్, పాక్ ఆటగాళ్ళు.. సేమ్ డ్రెస్‌తో బరిలోకి.. ఎక్కడంటే?



యార్క్‌షైర్ కౌంటీ క్రికెట్ క్లబ్ భారతదేశానికి చెందిన రుతురాజ్ గైక్వాడ్ మరియు పాకిస్తాన్‌కు చెందిన అబ్దుల్లా షఫీక్‌లను తన జట్టులోకి చేర్చుకుంది. భారతదేశం మరియు పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల మధ్య ఈ వార్తలు వచ్చాయి. అయితే, ఇద్దరు ఆటగాళ్లు వేర్వేరు మ్యాచ్‌లలో ఆడతారు. రుతురాజ్ కౌంటీ ఛాంపియన్‌షిప్ మరియు వన్డే కప్‌లో ఆడనుండగా, అబ్దుల్లా షఫీక్ %ు%20 బ్లాస్ట్‌లో ఆడతాడు.భారత్ వర్సెస్ పాకిస్తాన్ మధ్య సంబంధాలు క్షీణించడం వలన, ఈ రెండు దేశాల క్రికెట్ జట్లు ఐసిసి ఈవెంట్లలో, ఆసియా కప్‌లో మాత్రమే తలపడేవి. దీంతో పాటు, రెండు దేశాల మధ్య ఎటువంటి సిరీస్‌లు ఆడటం లేదు. అదనంగా, పాకిస్తాన్ ఆటగాళ్లను ఐపీఎల్ నుంచి కూడా నిషేధించారు. ఇటీవల పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత, రెండు దేశాల మధ్య అన్ని రకాల సంబంధాలు తెగిపోయాయి. అందువల్ల, బీసీసీఐ కూడా ఆసియా కప్ నుంచి వైదొలగాలని నిర్ణయించింది. ఐసీసీ ఈవెంట్‌లో రెండు జట్లను ఒకే గ్రూపులో ఉంచవద్దని ఐసీసీని అభ్యర్థించినట్లు చెబుతున్నారు. వీటన్నింటి మధ్య, రెండు దేశాల ఆటగాళ్ళు ఒకే జట్టు కోసం ఆడతారనే వార్తలు ఇప్పుడు చాలా చర్చను సృష్టించాయి.ఒకే జట్టులో భారత్, పాకిస్తాన్ ఆటగాళ్లు..నిజానికి, యార్క్‌షైర్ కౌంటీ క్రికెట్ క్లబ్ తన జట్టులోకి పాకిస్తాన్ బ్యాట్స్‌మన్ అబ్దుల్లా షఫీక్‌ను చేర్చుకుంటున్నట్లు ప్రకటించింది. 25 ఏళ్ల అబ్దుల్లా షఫీక్ వచ్చే వారం ఇంగ్లాండ్‌కు చేరుకుంటాడు. రోథెసే కౌంటీ ఛాంపియన్‌షిప్‌లోని రెండు కీలక మ్యాచ్‌లకు అందుబాటులో ఉంటాడు. అదనంగా టీ20 బ్లాస్ట్ చివరి నాలుగు గ్రూప్ దశ మ్యాచ్‌లలో అతను యార్క్‌షైర్‌కు ప్రాతినిధ్యం వహిస్తాడని యాజమాన్యం తెలియజేసింది. ఇక్కడ ప్రత్యేకత ఏమిటంటే, భారత ఆటగాడు రుతురాజ్ గైక్వాడ్ కూడా గత వారం జట్టులో చేరాడు.రుతురాజ్ గైక్వాడ్ కౌంటీ ఛాంపియన్‌షిప్ డివిజన్ 1లో యార్క్‌షైర్ తరపున ఆడనున్నాడు. రుతురాజ్ ఐదు కౌంటీ ఛాంపియన్‌షిప్ మ్యాచ్‌లకు అందుబాటులో ఉంటాడని భావిస్తున్నారు. ఆగస్టు 5 నుంచి ప్రారంభమై సెప్టెంబర్ 20 వరకు కొనసాగే వన్డే కప్‌లో కూడా రుతురాజ్ యార్క్‌షైర్ తరపున ఆడనున్నాడు. అయితే, భారత్ వర్సెస్ పాకిస్తాన్‌కు చెందిన ఈ ఇద్దరు ఆటగాళ్ళు కలిసి ఆడటం కనిపించదు. ఈ ఇద్దరు ఆటగాళ్లను వేర్వేరు మ్యాచ్‌ల కోసం జట్టులో చేర్చారు. షఫీక్ ఏమన్నాడంటే..“యార్క్‌షైర్ జట్టులో ఈ అవకాశం లభించడం నాకు చాలా సంతోషంగా ఉంది. నాటింగ్‌హామ్‌షైర్‌తో జరిగే మ్యాచ్‌కు ముందు జట్టులో చేరాలని నేను ఎదురు చూస్తున్నాను. హెడింగ్లీ నేను ఎప్పుడూ ఆడాలని కోరుకునే ప్రదేశం.

## రితికాతో గొడవలు ఉన్నాయా రోహిత్.. షాకిచ్చిన హర్భజన్ భార్య.. హిట్‌మ్యాన్ ఆన్సర్ ఏంటంటే?



రోహిత్ శర్మ, హర్భజన్ సింగ్ భారతదేశం తరపున కలిసి ఆడారు. హర్భజన్ సింగ్ ప్రస్తుతం వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నాడు. రోహిత్ శర్మ ఇకపై వన్డే క్రికెట్‌లో మాత్రమే కనిపించనున్నాడు. ఈ సమయంలో, హర్భజన్ సింగ్ రోహిత్‌తోపాటు ఆయన భార్యను ఓ ఇంటర్వ్యూ చేశాడు. టీ20 తర్వాత రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్ నుంచి కూడా రిటైర్ అయ్యాడు. ఐపీఎల్ 2025 తర్వాత, ప్రస్తుతం అతను తన కుటుంబంతో సమయం గడుపుతున్నాడు. ఇంతలో, సోషల్ మీడియాలో రోహిత్ శర్మకు సంబంధించిన ఓ వీడియో ఎక్కువగా వైరల్ అవుతోంది. ఇందులో భారత మాజీ జట్టు స్పిన్నర్ హర్భజన్ సింగ్ రోహిత్ శర్మ మతిమరుపు అలవాటును ఎగతాళి చేస్తున్నట్లు కనిపిస్తుంది. ఆ సమయంలో, రోహిత్ భార్య రితికా కూడా అక్కడే ఉంది. ఇది విని షాక్ అయ్యింది. కానీ, రోహిత్ దాని గురించి బాధపడకుండా, నవ్వడం ప్రారంభించాడు. ఈ సందర్భంగా, భజ్జీ భార్య రోహిత్‌ను ఆశ్చర్యపరిచే విషయం అడిగింది. భజ్జీ భార్య రోహిత్‌ను రితికాతో గొడవలు జరుగుతున్నాయా, ఇంటి యజమాని ఎవరు అని అడిగింది. దీనికి రోహిత్ అద్భుతమైన సమాధానం ఇచ్చాడు.క్రికెట్ ప్రపంచంలోనే కాదు, వినోద రంగంలో కూడా సంచలనం సృష్టించడానికి సిద్ధమవుతున్నారు భారత మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్, ఆయన భార్య, నటి గీతా బస్రా. వీరిద్దరూ కలిసి ప్రారంభించిన కొత్త చాట్ షో “హూ ఈజ్ ది బాస్?” ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఈ షోకు అతిథులుగా భారత స్టార్ క్రికెటర్ రోహిత్ శర్మ, ఆయన భార్య రితికా సజ్దే హాజరు కానున్నారు.సాధారణంగా సెలబ్రిటీల వ్యక్తిగత జీవితాల గురించి తెలుసుకోవాలనే ఆసక్తి అందరిలోనూ ఉంటుంది. ముఖ్యంగా క్రికెటర్ల జీవితాలు, వారి భార్యల పాత్ర గురించి బయట ప్రపంచానికి పెద్దగా తెలియదు. ఈ విషయాన్ని గుర్తించిన హర్భజన్, గీతా బస్రా దంపతులు “హూ ఈజ్ ది బాస్?” షోను ప్రారంభించారు. ఈ షోలో క్రికెటర్లు, వారి భార్యలు తమ వ్యక్తిగత జీవితాలను, వారి బంధాలలోని మధురానుభూతులను, ఎదుర్కొన్న సవాళ్లను పంచుకుంటారు. ఈ షో కేవలం సరదాగా ఉండటమే కాకుండా, వివాదాలకు దూరంగా ఉంటుందని హర్భజన్, గీతా బస్రా స్పష్టం చేశారు.“హూ ఈజ్ ది బాస్?” షోలో రోహిత్ శర్మ, రితికా సజ్దే ప్రత్యేక అతిథులుగా రానుండటం అభిమానులకు మరింత ఆసక్తిని కలిగిస్తోంది. మైదానంలో కెప్టెన్ కూల్ గా కనిపించే రోహిత్, ఇంట్లో ఎలా ఉంటాడు? అతని జీవితంలో రితికా పాత్ర ఎంత? వారి బంధం వెనుక ఉన్న రహస్యాలు ఏమిటి? అనే విషయాలను ఈ ఎపిసోడ్ లో తెలుసుకోవచ్చు. రోహిత్ తన సరదా వ్యక్తిత్వంతో హర్భజన్ తో కలిసి డ్రెస్సింగ్ రూమ్ లోని కొన్ని ఆసక్తికరమైన సంఘటనలను కూడా పంచుకునే అవకాశం ఉంది.ఆ షోలో భజ్జీ రోహిత్ శర్మ మాట్లాడే విధానాన్ని అనుకరించాడు. మేం కలిసి ఆడుతున్నప్పుడు, రోహిత్ మాట్లాడే విధానం చూసి మేం అతన్ని ‘సాదా’ అని పిలిచేవారమని తెలిపాడు. ఇది విన్న రోహిత్ నవ్వడం మొదలుపెట్టాడు. ఆ తర్వాత, రోహిత్ ‘ఐ లవ్ యు’ అని చెప్పినప్పుడు, పొరపాటున ‘ఐ యు’ అని ఎప్పుడైనా అన్నాడా అని హర్భజన్, హృతిక్‌ను అడిగాడు. దీనిపై, ఇద్దరు క్రికెటర్లు బిగ్గరగా నవ్వడం ప్రారంభించారు.ఆ ప్రశ్నకు రోహిత్ మౌనం..ఈ సమయంలో గీతా బాస్రా రోహిత్‌ను రితికా మంచి తల్లినా లేక మంచి భార్యనా అని అడిగింది. రోహిత్ దీనికి సమాధానం చెప్పలేకపోయాడు. ఆ తర్వాత గీత ఇద్దరి మధ్య గొడవలు ఉన్నాయా అని అడిగింది. రోహిత్, రితికా ఒకరి వైపు ఒకరు వేలు చూపించారు. అప్పుడు భజ్జీ భార్య ఇంటి యజమాని ఎవరు అని అడిగింది. రితికా రోహిత్ వైపు వేలు చూపించింది. కానీ, రోహిత్ 50-50 అని చెప్పాడు. ఈ ఇంటర్వ్యూ జూన్ 18న విడుదల అవుతుంది. భారత క్రికెట్ దిగ్గజాలు, వారి భాగస్వాముల జీవితాలను దగ్గరగా చూసే అవకాశం కల్పిస్తున్న ఈ షోపై అంచనాలు భారీగా ఉన్నాయి. క్రికెటర్ల జీవితంలోని తెరవెనుక ఉన్న కథలను, వారి భార్యల త్యాగాలను, కష్టాలను తెలియజేసే ఈ షో ప్రేక్షకులను ఎంతగా ఆకట్టుకుంటుందో వేచి చూడాలి.

# ఐదేళ్ల క్రితం నాటి కోరిక ఇలా!

శార్వరీ వాఘ్ ఈ మధ్య కాలంలో బాలీవుడ్ లో జోరుగా వినిపిస్తోన్న పేరు. 'వేదా', 'ముంజ్యా' లాంటి విజయాలతో అమ్మడు లైమ్ లైట్ లోకి వచ్చింది. అప్పటికే ఎంతో కాలంగా ఇండస్ట్రీలో ఉన్నా? చేసిన సినిమాలేవి పెద్దగా గుర్తింపు తీసుకురాలేదు. ముంజ్యా హిట్ తో బాగా ఫేమస్ అయింది. నటనతో పాటు అందం..అభినయం కూడా కలిసొచ్చాయి. ఈ క్రేజ్ చూసే యశ్ రాజ్ ఫిలింస్ ప్రతిష్టాత్మక చిత్రం 'ఆల్ఫా'లో ఛాన్స్ ఇచ్చింది. ఇందులో అలియభట్ తో కలిసి శార్వరీ వాఘ్ నటిస్తుంది. అలియా పాత్రకు ధీటుగానే ఈ రోల్ ఉంటుంది. అలియాతో నటించడం పట్ల అమ్మడు ఇప్పటికే సంతోషాన్ని వ్యక్తం చేసింది. అలియా లాంటి ప్రతిభా వంతురాలితో నటించే ఛాన్స్ ఇంత తొందరగా వస్తుందనుకోలేదని తెలిపింది. ఓ నటిగా అలియాను చూసి ఎంతో నేర్చుకున్నట్లు వెల్లడించింది. అయితే తొలిసారి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తోన్న ఇంతియాజ్ అలీ గురించి ఓపెన్ అయింది. 'నటిగా నా ప్రయాణం మొదలైన నాటి నుంచి ఇంతియాజ్ తో కలిసి సినిమా చేయాలనుకుంటున్నా. ఆ కోరిక ఈ సినిమాతో తీరుతుంది. ఇలాంటి వైవిధ్యమైన ప్రాజెక్ట్ లో నన్ను ఎంపిక చేయడం గర్వంగానే ఫీల వుతాను. ఎందుకంటే ఇంతియాజ్ తో పని చేయాలని చాలా మంది నటీమణులు అనుకుంటున్నారు. అవకాశం కోసం ఎంతో మంది ఎదురు చూస్తున్నారు. వాళ్లెవ్వరికీ రాని అవకాశం నాకు వచ్చిందంటే? ప్రౌడ్ గా ఫీలవ్వాల్సిన సమయమే కదా' అంది. ప్రస్తుతం 'ఆల్ఫా' ఆన్ సెట్స్ లో ఉంది. రిలీజ్ కు మాత్రం చాలా సమయం పడుతుంది. వచ్చే ఏడాది ఏప్రిల్ లోనే ఈసినిమా రిలీజ్ అవుతుంది. అంతవరకూ ఈ సినిమాలో భాగమైనవారంతా ఇతర సినిమాలు కూడా చేసుకోవచ్చు.





# నాగ చైతన్య అండ్ కో గుజరాత్ లో!

యువ సామ్రాట్ నాగచైతన్య కథానాయకుడిగా కార్తీక్ వర్మ దండు దర్శకత్వంలో ఓ మిస్టికల్ థ్రిల్లర్ తెర కెక్కుతోన్న సంగతి తెలిసిందే. యువ సామ్రాట్ నాగచైతన్య కథానాయకుడిగా కార్తీక్ వర్మ దండు దర్శకత్వంలో ఓ మిస్టికల్ థ్రిల్లర్ తెర కెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇలాంటి థ్రిల్లర్ సినిమా చేయడం చైతన్యకు ఇదే తొలిసారి. దీంతో నాగ చైతన్య రోల్ ఎలా ఉంటుంది? ఎలాంటి పెర్ఫార్మెన్స్ ఇస్తాడు? అన్న దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ సినిమా కోసం ప్రత్యేకంగా కొన్ని భారీ సెట్లు వేసి చిత్రీకరించారు. ఇటీవలే ఓ గుహ సెట్ లో కీలక సన్నివేశాలు తెరకెక్కించారు. ఈ సన్నివేశాలు సినిమాకు హైలైట్ గా నిలుస్తాయని కార్తీక్ ధీమా వ్యక్తం చేసాడు. విరూపాక్ష తర్వాత తెరకెక్కిస్తోన్న సినిమా కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి. విరూపాక్ష నుంచి మించిన థ్రిల్లర్ అంశాలు సినిమాలో ఉంటాయని ప్రేక్షకులు ఆశిస్తున్నారు. తాజాగా ఈనెల చివరి వారంలో గుజరాత్ లో కొత్త షెడ్యూల్ మొదలవుతుంది. నాగచైతన్య సహా ప్రధాన తారాగణంపై కీలక సన్నివేశాలు చిత్రీకరించనున్నారు. ఈ కథకు గుజరాత్ లోకేషన్ కు ప్రత్యేకమైన సంబంధం ఉందట. స్టోరీ రాసే ముందు అక్కడ కొన్ని లోకేషన్లను పరిశీలించి స్క్రిప్ట్ లో జోడించారట. ఈ నేపథ్యంలోనే అదే ప్రాంతమైన ఒరిజినల్ లొకేషన్ లోనే ఈ సన్నివేశాలు చిత్రీకరించనున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమా షూటింగ్ మొదలైన నాటి నుంచి ఇంత వరకూ ఔట్ డోర్ షూటింగ్ కి వెళ్లలేదు. చిత్రీకరణ అంతా హైదరాబాద్ లో నిర్మించిన సెట్లు...స్టూడియోల్లోనే నిర్వహించారు. తొలిసారి కీలక షెడ్యూల్ కోసం గుజరాత్ వెళ్తున్నారు. అక్కడ లోకేషన్లు ఏంటి? అన్నది వెళ్లేవరకూ క్లారిటీ రాదు. ఈ సినిమాలో నాగచైతన్య డిఫరెంట్ హెయిర్ స్టైల్లో ట్రై చేస్తున్నాడు. ఇప్పటికే లీక్ అయిన ప్రయివేట్ ఫోటోలను బట్టి చైతన్య లుక్ ఎలా ఉంటుందన్నది క్లారిటీ వస్తుంది. ఆ లుక్ లో చైతన్య మరింత స్మార్ట్ గా ఉన్నాడు. యువ సామ్రాట్ నాగచైతన్య కథానాయకుడిగా కార్తీక్ వర్మ దండు దర్శకత్వంలో ఓ మిస్టికల్ థ్రిల్లర్ తెర కెక్కుతోన్న సంగతి తెలిసిందే. కథానాయకుడిగా కార్తీక్ వర్మ దండు దర్శకత్వంలో ఓ మిస్టికల్ థ్రిల్లర్ తెర కెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇలాంటి థ్రిల్లర్ సినిమా చేయడం చైతన్యకు ఇదే తొలిసారి. దీంతో నాగ చైతన్య రోల్ ఎలా ఉంటుంది? ఎలాంటి పెర్ఫార్మెన్స్ ఇస్తాడు? అన్న దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ సినిమా కోసం ప్రత్యేకంగా కొన్ని భారీ సెట్లు వేసి చిత్రీకరించారు. ఇటీవలే ఓ గుహ సెట్ లో కీలక సన్నివేశాలు తెరకెక్కించారు. ఈ సన్నివేశాలు సినిమాకు హైలైట్ గా నిలుస్తాయని కార్తీక్ ధీమా వ్యక్తం చేసాడు. విరూపాక్ష తర్వాత తెరకెక్కిస్తోన్న సినిమా కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి. విరూపాక్ష నుంచి మించిన థ్రిల్లర్ అంశాలు సినిమాలో ఉంటాయని ప్రేక్షకులు ఆశిస్తున్నారు. తాజాగా ఈనెల చివరి వారంలో గుజరాత్ లో కొత్త షెడ్యూల్ మొదలవుతుంది. నాగచైతన్య సహా ప్రధాన తారాగణంపై కీలక సన్నివేశాలు చిత్రీకరించనున్నారు. ఈ కథకు గుజరాత్ లొకేషన్ కు ప్రత్యేకమైన సంబంధం ఉందట. స్టోరీ రాసే ముందు అక్కడ కొన్ని లోకేషన్లను పరిశీలించి స్క్రిప్ట్ లో జోడించారట. ఈ నేపథ్యంలోనే అదే ప్రాంతమైన ఒరిజినల్ లొకేషన్ లోనే ఈ సన్నివేశాలు చిత్రీకరించనున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమా షూటింగ్ మొదలైన నాటి నుంచి ఇంత వరకూ ఔట్ డోర్ షూటింగ్ కి వెళ్లలేదు. చిత్రీకరణ అంతా హైదరాబాద్ లో నిర్మించిన సెట్లు...స్టూడియోల్లోనే నిర్వహించారు. తొలిసారి కీలక షెడ్యూల్ కోసం గుజరాత్ వెళ్తున్నారు. అక్కడ లోకేషన్లు ఏంటి? అన్నది వెళ్లేవరకూ క్లారిటీ రాదు. ఈ సినిమాలో నాగచైతన్య డిఫరెంట్ హెయిర్ స్టైల్లో ట్రై చేస్తున్నాడు. ఇప్పటికే లీక్ అయిన ప్రయివేట్ ఫోటోలను బట్టి చైతన్య లుక్ ఎలా ఉంటుందన్నది క్లారిటీ వస్తుంది. ఆ లుక్ లో చైతన్య మరింత స్మార్ట్ గా ఉన్నాడు.

# అక్కినేని కోడలు హంగామా ఆ రేంజులో

అక్కినేని వారి పెద్ద కోడలు శోభిత ధూళిపాల స్పెషాలిటీ గురించి ప్రత్యేకించి చెప్పాలా? పెద్దింటి కోడలు కాక ముందే గొప్ప ఫ్యాషనిస్టా. క్యాట్ వాక్ లతో ర్యాంప్ ని అల్లాడించిన మేటి ప్రతిభావని. సినీపరిశ్రమలో ప్రవేశించాక ఇక్కడా నిరూపించుకుంది. నటిగాను వందకు వంద శాతం మార్కులతో పరిశ్రమలో తనదైన ముద్ర వేసింది. ఇటు టాలీవుడ్ అటు బాలీవుడ్ రెండు చోట్లా శోభిత ప్రతిభకు అవకాశాలే అవకాశాలు. అయితే అక్కినేని కోడలు హెూదాలో సెలక్టివ్ గా ముందుకు సాగుతోంది. ఇప్పుడు అక్కినేని లెగసీని ముందుకు నడిపించే వారసుడిని కూడా అందించాల్సి ఉంది. ఇలాంటి సమయంలో నాగార్జున చిన్న కుమారుడు అఖిల్ అక్కినేని పెళ్లి వేడుకలో శోభిత గురించే చర్చ. ఈ పెళ్లిలో పెద్ద కోడలు శోభిత హంగామా అంతా ఇంతా కాదు. పెళ్లికి కావాల్సిన ఏర్పాట్లను చూడటం నుంచి, అన్నిటా తానే అయ్యి వ్యవహరించింది. అందుకేనేమో ప్రతి ఫ్రేమ్ లో శోభితనే కనిపించింది. అందంలో ట్రెడిషన్ ని ఫాలో అవ్వడంలో శోభిత ప్రత్యేకత అహూతుల్ని ఆకర్షించింది. ఇంతకుముందే పెళ్లి వేడుక నుంచి చాలా ఫోటోలు వైరల్ అయ్యాయి. ఇప్పుడు మరిన్ని కొత్త ఫోటోలు ఇంటర్నెట్ లో కి వచ్చాయి. వీటిలో శోభిత వైవిధ్యమైన లుక్స్ బయటపడ్డాయి. ఓచోట మెరూన్ కలర్ లెహంగాలో ట్రెడిషనల్ గా కనిపిస్తే మరోచోట బ్లాక్ కోట్ లో పోష్ గా కనిపించింది. ప్రస్తుతం ఈ అందమైన ఫోటోగ్రాఫ్స్ ఇంటర్నెట్ లో జోరుగా వైరల్ అవుతున్నాయి. ప్రతి ఫోటోగ్రాఫ్‌లో కొత్తగా కనిపించడం ఎలానో శోభితకే తెలుసు అనేలా ఈ ఫోటోషూట్ ఆకట్టుకుంది. నాగచైతన్య ప్రస్తుతం వరుస చిత్రాలతో బిజీగా ఉన్నాడు. శోభిత నెక్ట్స్ ఏంటి? అనేది వెల్లడి కావాల్సి ఉంది.




# మోనాలిసా ఎన్ని కోట్లు సంపాదించిందంటే?

నిన్న మొన్నటి వరకూ ఎవరైనా ఊహించారా? బజార్ లో జాతరల్లో పూసలమ్ముకునే అమ్మాయి ఓవర్ నైట్ స్టార్ అవుతుందని? మనం ప్రతి విలేజ్ జాతరలో చాలా మంది పూసలమ్మే అమ్మాయిలను చూసి ఉంటాం. కానీ వారెవరికీ పట్టని యోగం ప్రయాగ్ రాజ్ కుంభమేళా లో కనిపించిన పూసలమ్మే అమ్మాయికి దక్కింది. అదృష్టం అంటే ఇదేనేమో! మహర్జాతకురాలు అంటే ఈమెనే.. సందేహం అక్కర్లేదు. వైరల్ సెన్సేషన్ మోనాలిసా ప్రేమలో ప్రపంచం నిండా మునిగిపోయింది. ఆమె అందాన్ని ఆరాధించని యువకుడు లేడు. అందమైన ఆ కళ్లు, చిరునవ్వు, తీరుగ్గా తీర్చిదిద్దిన మోము చూసి పడిపోయారు. ఇప్పుడు అదే అందం అభినయం మోనాలిసాకు ఆదాయాన్ని తెచ్చిపెడుతోంది. అయితే అందరూ భావించినట్టు కోట్లు, బిలియన్లు కూడబెట్టడం లేదు కానీ, తన స్థాయిలో లక్షల్లో సంపాదించుకుంటోందని సమాచారం. మహాకుంభమేళాలో పూసల దండలు అమ్మిన మోనాలిసా వీడియోలు అకస్మాత్తుగా వైరల్ కావడంతో రాత్రికి రాత్రే సంచలనంగా మారింది. ఆమె తన వ్యక్తిత్వం, అందమైన చిరునవ్వు ఆకర్షణీయమైన కళ్ళతో అందరి దృష్టిని ఆకర్షించింది. మోస్ట్ అవైటెడ్ సాంగ్ .. మోనాలిసా నటించినది ఇటీవలే యూట్యూబ్ లో విడుదలై రికార్డుల మోత మోగిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆమె అభిమానులు ఈ వీడియోని తరచి తరచి చూస్తున్నారు. పూసలమ్మాయి కొత్త అవతారంలో ఎలా ఉందో చూడటానికి ఆసక్తిగా ఎదురు చూసిన వారికి ఇది ట్రీట్ గా మారింది. మోనాలిసా మ్యూజిక్ వీడియో సాద్గి 14 జూన్ 2025న విడుదలైంది. ఇందులో ఉత్కర్ష్ సింగ్‌తో కలిసి మోనాలిసా నటించింది. మోనాలిసా తొలి ప్రదర్శన లక్షలాది హృదయాలను గెలుచుకుంది. మ్యూజిక్ వీడియోలో, మోనాలిసా ఎంబ్రాయిడరీ లెహంగా, సరిపడే ఆభరణాలు ఉపకరణాలలో అద్భుతంగా కనిపించింది. మోనాలిసా అందంలో వేరే ఏ ఇతర హీరోయిన్ కి తక్కువేమీ కాదని నిరూపించింది. అవకాశం రావాలే కానీ, అదృష్టం తలుపు తట్టాలే కానీ, ఏదో ఒక రోజొస్తుందని మోనాలిసా నిరూపించింది. మోనాలిసా రుద్రాక్ష మాలలు, పూసల దండలు అమ్మడం ద్వారా జీవనం సాగించేది. కానీ విధి వేరొకటి తలిచింది. ఇప్పుడు మోనాలిసా కలల రాణి. తదుపరి సరోజ్ మిశ్రా హిందీ చిత్రంలో నటిస్తోంది. అదంతా సరే.. మోనాలిసా ఎంత సంపాదిస్తుంది? అంటే... తన ఆదాయం ఏమిటో వెల్లడించింది.. బాబా మహాకల్ .. తల్లి గంగా ఆశీర్వాదాలతో కొంచెం సంపాదిస్తున్నానని, అభిమానుల మద్దతు, ప్రజల ఆశీర్వాదాలతో కోట్లు, బిలియన్లలో కూడా సంపాదిస్తానని మోనాలిసా వ్యాఖ్యానించింది. దర్శకుడు సనోజ్ మిశ్రా మోనాలిసాకు సినిమాలో నటించే అవకాశం అందించారు. ప్రస్తుతం ఈ భామ సినీ ఆరంగేట్రం కోసం ఎంతో ఎగ్జయిటింగ్ గా వేచి చూస్తోంది. నటనలో పూర్తి స్థాయి శిక్షణ తీసుకుంటున్న మోనాలిసా, తన వృత్తిలో మెరుగులు దిద్దుకునేందుకు ప్రయత్నిస్తోంది. సోషల్ మీడియాలో మోనాలిసా సాద్గి పాటను షేర్ చేయగానే, క్లిక్ లు లైక్ లతో హోరెత్తింది. తాజా పోస్ట్‌కి వేల సంఖ్యలో లైక్‌లు వచ్చాయి. ఒక అభిమాని అందమైన పాట, గొప్ప ప్రదర్శన అంటూ మోనాలిసాను పొగిడేశాడు.



# రాజాసాబ్ పై నెగెటివ్ క్యాంపెయిన్ చేసిన నిర్మాత ఎవరు?

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న తొలి కామెడీ, హారర్ థ్రిల్లర్ 'ది రాజా సాబ్'. మారుతి డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టి.జి. విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ కీలక పాత్రలో నటిస్తుండగా, మాలవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్‌లుగా నటిస్తున్నారు. బోమన్ ఇరానీ, జరీనా వాహబ్, సముద్రఖని ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. నయనతార స్పెషల్ సాంగ్‌లో మెరవనుంది. ఇదిలా ఉంటే గత కొన్ని రోజులుగా అభిమానుల్ని ఊరిస్తున్న 'ది రాజా సాబ్' టీజర్‌ని ఫైనల్‌గా సోమవారం విడుదల చేశారు. అంచనాలకు మించి నవ్విస్తూ భయపెట్టిన టీజర్ సినిమాలపై అంచనాలని పెంచేసింది. ఇదిలా ఉంటే టీజర్ రిలీజ్ ఈవెంట్‌లో పాల్గొన్న 'బేబీ' నిర్మాత ఎస్‌కెఎన్ 'ది రాజా సాబ్' మూవీపై సంచలన వ్యాఖ్యలు చేయడం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ ఈ పేరు గుర్తు పెట్టుకోండి. బందర్‌లో కృష్ణ కిషోర్ ఇప్పుడు కృష్ణ కాంప్లెక్స్. అక్కడ మారుతి ఫాదర్ అరటిపళ్ల బిజినెస్ చేసేవారు. మారుతి విజన్ ఎంటంటే నేను ఎప్పటికైనా సినిమాల్లోకి వెళ్లాలని దాన్ని ఒక డ్రీమ్‌లా భావించి 23 ఏళ్లు కష్టపడి ఈ రోజు పాన్ ఇండియా స్టార్ పక్కన కటౌట్ పెట్టే స్థాయికి ఎదిగాడంటే అతని కృషి ఎంత ఉందో అర్థం చేసుకోవచ్చు. ఒక మొగుడి మగతనం భార్యకే తెలుస్తుంది. అలాగే ఒక స్నేహితుడి పొటెన్షియాలిటీ క్లోజ్‌గా ఫీలయ్యే బెస్ట్ ఫ్రెండ్‌కే తెలుస్తుంది. ఇరవై ఏళ్లుగా నేను మారుతితో కలిసి ప్రయాణిస్తున్నాను. ఈ రోజుని మీరు రాసిపెట్టుకోండి. ఈ సినిమాని ఎవరైతే అండరెస్టిమేట్ చేశారో..అండర్ రేట్ చేశారో.. అన్ని రికార్డుల్ని ఈ సినిమా తిరగరాస్తుంది. మీరు పదేళ్లుగా, పన్నెండేళ్లుగా మిస్సయిన రెబల్ గాడ్ ప్రభాస్‌గారిని ఈ సినిమాలో చూపిస్తున్నారు. ఈ సినిమా స్టార్ట్ అయినప్పుడు ఇండస్ట్రీలో ఒక ప్రొడ్యూసర్ నెగెటివ్‌గా క్యాంపెయిన్ చేశాడు. రేపు అదే నిర్మాత 'ది రాజా సాబ్'పై పాజిటివ్‌గా ప్రచారం చేస్తాడు. ఈ సినిమాపై నెగెటివ్ ప్రచారం జరిగినప్పుడు ఇలా జరుగుతోందని మారుతికి చెప్పాను. నన్నునమ్మిన ప్రభాస్ గారికి నా బెస్ట్ ఇస్తా అన్నారు మారుతి. అదే ఈ టీజర్. టీజర్ తరువాత సింగిల్స్, ట్రైలర్ ఇలా చాలానే ఉన్నాయి. డిసెంబర్ 5న పాన్ ఇండియా షేక్ అవుద్ది%-% అంటూ ఫైర్ అయ్యాడు ఎస్‌కెఎన్. ఇంతకీ ఈ సినిమాపై నెగెటివ్‌గా ప్రచారం చేసిన ఆ నిర్మాత ఎవరు? ఎందుకు అలా నెగెటివ్ ప్రచారం చేశాడు? అతని ఉద్దేశ్యం ఏంటీ? అన్నది తెలియాల్సి ఉంది.



Prajajwala Telugu Daily : Printer, Publisher and Owned by APPIKONDA BHAVANI ,[LATE] A.BHASKAR RAO, Head Office: Vizag, T.S.Branch Office Address: plot no: 204, Road No:7 venus Rocks Heights, Devendra Nagar-Gajularamaram Quthbullapur, Hyderabad- 500055: prajajwalatelangana@gmail.com cell. no. 9700070315, RNI No. APTEL 2010/33400.